మహానందిలో
ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్



# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



సబ్ డిటర్ : మహేష్ యాదవ్: వెల - 2 సంపుటి : 13 - సంచిక 182 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ శుక్రవారం 15- 11 - 2024 పేజీలు : 8


## రఘురామకు ఏం అదృష్టం!...

స్వయంగా చైర్ వద్దకు తీసుకెళ్లిన చంద్రబాబు, పవన్



ఏపీ డిప్యూటీ స్పీకర్ గా రఘురామకృష్ణరాజు ఎన్నిక

కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపిన అయ్యన్న, చంద్రబాబు, పవన్

రఘురామను అభినందించిన కూటమి ఎమ్మెల్యేలు

వివరాలు 2లో

## ఆ ప్రభుత్వం పిల్లల కోసం ఏం చేస్తుందనేది చూడాలి: నారా భువనేశ్వరి

నేడు జాతీయ బాలల దినోత్సవం

చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపిన నారా భువనేశ్వరి

చంద్రబాబు పాదయాత్ర అంశాన్ని ప్రస్తావించిన వైనం

2లో



## ప్రధానీ మోదీ వరల్డ్ రికార్డు



అత్యధికంగా అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్న మోదీ

మొత్తం 14 పురస్కారాలతో మోదీ టాప్

పాప్యులారిటీ పరంగా ప్రపంచ నేతల్లో ముందున్న భారత ప్రధాని

2లో

### మోదీ పురస్కారాల జాబితా..

.1. కింగ్ అబ్దుల్ అజీజ్ సాష్ పురస్కారం- సౌదీ అరేబియా (2016)
2. స్టేట్ ఆర్డర్ ఆఫ్ ఘాజీ అమీర్ అమానుల్లా ఖాన్- ఆఫ్ఘనిస్థాన్ (2016)
3. గ్రాండ్ కాలర్ ఆఫ్ ద స్టేట్ ఆఫ్ పాలస్తీనా అవార్డ్ - పాలస్తీనా (2018)
4. ది ఆర్డర్ ఆఫ్ జాయెద్ అవార్డ్- యూఏఈ (2019)
5. ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోస్టల్- రష్యా (2019)
6. ఆర్డర్ ఆఫ్ ది డిస్టింగ్విష్డ్ రూల్ ఆఫ్ నిషాన్ ఇజుద్దీన్- మాల్దీవులు (2019)
7. కింగ్ హమాద్ ఆర్డర్ ఆఫ్ రెనైస్సాన్స్- బహ్రెయిన్ (2019)
8. లెజియన్ ఆఫ్ మెరిట్- అమెరికా (2020)
9. ది ఆర్డర్ ఆఫ్ ది డ్రుక్ గ్యాల్పో- భూటాన్ (2021)
10. ఎబ్కాల్ అవార్డ్- రిపబ్లిక్ ఆఫ్ పలావ్ (2023)
11. ది కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ- ఫిజీ (2023)
12. గ్రాండ్ కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ లోగోహు- పాపువా న్యూ గినీ (2023)
13. ది ఆర్డర్ ఆఫ్ నైల్- ఈజిప్ట్ (2023)
14. ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్- ఫ్రాన్స్ (2023)

మిగతా2లో

## ప్రభుత్వ పాలసీలపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన



అమరావతి ప్రతినిధి పల్లె వెలుగు న్యూస్

పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఏపీ సర్కారు నూతన పాలసీలు

2047 నాటికి ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్న చంద్రబాబు

అందుకే ఈ పాలసీలు తీసుకువచ్చామని వెల్లడి

ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాలసీలపై సీఎం చంద్రబాబు సభా ముఖంగా ప్రకటన చేశారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉండాలనే ఈ పాలసీలు తీసుకువచ్చామని వెల్లడించారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని స్పష్టం చేశారు.

రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉపాధి రావాలనేది ప్రభుత్వ లక్ష్యమని, పెట్టుబడి ప్రాజెక్టులు నిర్దేశిత సమయానికి మొదలయ్యేలా ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తామని చెప్పారు. పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేయాలనేది లక్ష్యమని, ఎంఎస్ఎంఈల ద్వారా రూ.50 వేల కోట్ల పెట్టుబడులు ఆశిస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్ గా మార్చాలనేది ప్రభుత్వ విధానమని తెలిపారు. అదే సమయంలో రూ.83 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు రావాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఏ పాలసీ అయినా 2024 నుంచి 2029 వరకు కచ్చితంగా అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రతి చోట ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. పారిశ్రామిక పార్కులు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఉంటాయని అన్నారు.

మిగతా2లో

## రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేస్తూ మావోయిస్టుల లేఖ

తెలంగాణలో ఇటీవలి పరిణామాలపై మావోల లేఖ

రేవంత్ రెడ్డి కార్పొరేట్ల తొత్తు అంటూ విమర్శలు

కమీషన్లు తీసుకుంటున్నాడని ఆరోపణ

మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు పట్ల మావోయిస్టులు లేఖ విడుద చేశారు. తెలంగాణలో బు పాలన కొనసాగిస్తున్నారని మావోలు మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోందని, కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మాత్రం దూకుడుగా పనిచేస్తోందని మావోయిస్టు పార్టీ విమర్శించింది. మావోయిస్టు పార్టీ తన లేఖలో హైడ్రా, మూసీ సుందరీకరణ అంశాలను, ఇటీవల కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో జరిగిన కూడా ప్రస్తావించింది

2లో

2లో



## జో బైడెన్‌తో డొనాల్డ్ ట్రంప్ భేటీ




వైట్‌హౌస్‌లో ఇరువురి భేటీ.. ట్రంప్‌తో బైడెన్ కరచాలనం

శాంతియుతంగా అధికార మార్పిడికి సిద్ధమన్న ఇరువురు నేతలు

ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ట్రంప్

అధ్యక్షుడి కార్యాలయం 'ఓవల్ ఆఫీస్'లో ఇద్దరూ మాట్లాడుకున్నారు. ట్రంప్‌తో కరచాలనం చేసి బైడెన్ అభినందనలు తెలిపారు. అధికార మార్పిడి ప్రక్రియను సాఫీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఒకరికొకరు తెలుపుకున్నారు.

కాగా 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత వైట్‌హౌస్‌లో వీరిద్దరూ సమావేశమవడం ఇదే మొదటిసారి. ఓడిపోయిన అధ్యక్షుడు అధికారాన్ని శాంతియుత పద్ధతిలో గెలిచిన వారికి అప్పగించడం అమెరికాలో ఆనవాయతీ. అయితే నాలుగేళ్ల క్రితం ట్రంప్ అధికార మార్పిడికి సహకరించలేదు

2లో

## కలెక్టర్‌పై దాడి ఘటన...


### హైకోర్టులో పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్

న్యాయవాదుల ద్వారా కోర్టులో అఫిడవిట్ దాఖలు

కేబీఆర్ పార్క్ వద్ద వాకింగ్ చేస్తుంటే అరెస్ట్ చేశారన్న పట్నం నరేందర్ రెడ్డి

కోర్టులో హాజరుపరిచే 10 నిమిషాల ముందు పేపర్లపై సంతకాలు తీసుకున్నారని వెల్లడి

పోలీసులకు ఎలాంటి వాంగ్మూలం ఇవ్వలేదని స్పష్టీకరణ



2లో

# రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేస్తూ మావోయిస్టుల లేఖ

ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదలైంది.

లగచర్లలో ఫార్మాసిటీని నిర్మించి, ప్రకృతి వనరులతో పాటు రైతుల పంట భూములను కొల్లగొట్టడానికి పథకం పన్నారని ఆరోపించారు. భూములు కోల్పోతున్న రైతులు జీవన్మరణ పోరాటంలో భాగంగా మిలిటెంట్ ఉద్యమం చేపట్టారని వెల్లడించారు.

ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న విధ్వంసం, అప్రజాస్వామిక పాలన కేవలం ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల, బాధ్యతారాహిత్య వల్లనో జరుగుతున్నది కాదని... ఉద్దేశపూర్వకంగా, కార్పొరేట్ల లాభాల కోసం జరుగుతున్న ప్రయత్నమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేట్ల నమ్మినబంటునని నిరూపించుకోవడానికి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. కార్పొరేట్ల పెట్టుబడులలో వాటా, భారీ మొత్తంలో కమీషన్లు పొందుతున్నాడని ఆరోపించారు.

ప్రజలు అనాగరిక బుల్డోజర్ దాడులను వ్యతిరేకించాలని, దామగుండంలో రాడార్ స్టేషన్ ను, లగచర్లలో ఫార్మాసిటీని వ్యతిరేకించాలని... ఈ క్రమంలో వీరోచిత మిలిటెంట్ ఉద్యమాలు చేపట్టాలని తమ లేఖలో పిలుపునిచ్చారు.

## కలెక్టర్‌పై దాడి ఘటన... హైకోర్టులో పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్

వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి ఘటనలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఎ1 నిందితుడు పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఆయన చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనను నేడు న్యాయవాదులు కలిశారు. వారి ద్వారా నరేందర్ రెడ్డి కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు.

నిన్న ఉదయం తాను కేబీఆర్ పార్క్ వద్ద మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, బలవంతంగా కారులోకి ఎక్కించి వికారాబాద్ డీటీసీకి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఆ సమయంలో పోలీసులు తన స్టేట్‌మెంట్ తీసుకోలేదని తెలిపారు. తనను కోర్టులో హాజరుపరిచే పది నిమిషాల ముందు కొన్ని పేపర్లపై తన సంతకాలు తీసుకున్నారని వెల్లడించారు. ఈ కేసులో తనను అక్రమంగా ఇరికించారని వాపోయారు.

అరెస్ట్‌కు ముందు తనకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, కేటీఆర్ సహా ఇతర ముఖ్య నేతల ఆదేశాలతో దాడులు చేయించినట్లు పోలీసులు కట్టుకథ అల్లారని పేర్కొన్నారు. తాను పోలీసులకు ఎలాంటి వాంగ్మూలం ఇవ్వలేదని, రిమాండ్ రిపోర్టులో పోలీసులు చెప్పినవన్నీ నిజం కాదన్నారు. తన స్టేట్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకొని విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జో బైడెన్‌తో డొనాల్డ్ ట్రంప్ భేటీ

అధ్యక్షుడి కార్యాలయం 'ఓవల్ ఆఫీస్'లో ఇద్దరూ మాట్లాడుకున్నారు. ట్రంప్‌తో కరచాలనం చేసి బైడెన్ అభినందనలు తెలిపారు. అధికార మార్పిడి ప్రక్రియను సాఫీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఒకరికొకరు తెలుపుకున్నారు.

కాగా 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత వైట్‌హౌస్‌లో వీరిద్దరూ సమావేశమవడం ఇదే మొదటిసారి. ఓడిపోయిన అధ్యక్షుడు అధికారాన్ని శాంతియుత పద్ధతిలో గెలిచిన వారికి అప్పగించడం అమెరికాలో ఆనవాయతీ. అయితే నాలుగేళ్ల క్రితం ట్రంప్ అధికార మార్పిడికి సహకరించలేదు. ప్రక్రియలో స్వయంగా పాల్గొనేందుకు నిరాకరించారు. ఎన్నికల్లో కుట్ర జరిగిందంటూ యూఎస్ క్యాపిటల్ భవనంపై దాడి చేయడానికి వేలాది మంది మద్దతుదారులను ఉసిగొల్పారనే ఆరోపణలు కూడా ట్రంప్‌పై ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి ఆయనపై కేసులు కూడా ఉన్నాయి.

కాగా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన తర్వాత ట్రంప్ తొలిసారి బుధవారం ఉదయం రాజధాని వాషింగ్టన్ నగరం చేరుకున్నారు. రిపబ్లికన్ చట్టసభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

## ప్రధాని మోదీ వరల్డ్ రికార్డు...

ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయంగా ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాప్యులారిటీ పరంగా ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నారు. సోషల్ మీడియాలో సరేసరి. ఎక్స్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్... ఇలా ఏ సోషల్ మీడియా వేదిక చూసినా మోదీ ఫాలోవర్స్ సంఖ్య కోట్లల్లో ఉంటుంది.

ఇదిలా ఉంటే... పురస్కారాల పరంగానూ మోదీ అరుదైన ఘనత సాధించారు. వివిధ దేశాలు అందించే అత్యున్నత పౌర పురస్కారాలు పొందినవారిలో మోదీనే నెంబర్ వన్. ఇప్పటివరకు ఆయన 14 అత్యున్నత పౌర పురస్కారాలు అందుకున్నారు. మరే ప్రపంచ నేతకు ఇన్ని అవార్డులు దక్కలేదు.

ఇవి కాకుండా, అనేక దేశాల ద్వితీయ అత్యున్నత పౌర పురస్కారాలు, వివిధ సంస్థల అవార్డులు కూడా ప్రధాని మోదీ చాలా అందుకున్నారు. మరి కొన్ని దేశాలు పురస్కారాలు ప్రకటించగా, వాటిని స్వీకరించాల్సి ఉంది.

## బాలల సినిమా పండుగ మళ్లీ ఎప్పుడు?




చాచా నెహ్రూ పుట్టిన రోజు అంటే పిల్లలకు పండుగే... తెలుగు రాష్ట్రాలకు సంబంధించినంతవరకు మొన్న మొన్నటివరకూ బాలల దినోత్సవం అంటే బాలల చలన చిత్రోత్సవం అనే కదా. నవంబర్ నెల అనగానే అందరికీ గుర్తొచ్చేది రెండేళ్లకోసారి విచ్చేసి సందడి సందడి చేసే అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవమే. ఊహలకే రెక్కలు తొడిగినట్టు, ఆకసం నుంచి తారలు జారిపడినట్టు, చందమామే పిల్లలకు మంచి కథలు చెప్పడానికి దివి నుంచి దిగివచ్చినట్టు... ఉండేది ఆ చిత్రోత్సవం. అదో అనిర్వచనీయమైన అనుభవం. ఎన్నెన్ని అద్భుతమైన చిత్రాలు... ఎన్నెన్ని కళాఖండాలు... వాటిని తనివితీరా చూసి, మనసారా ఆస్వాదించి మనవాళ్లు ఎంతగా తాదాత్మ్యం చెందారు! ఎన్నెన్ని ఉత్తేజపూరితమైన చిత్రాలు చూసి పిల్లలు ఎంతగా ఆశ్చర్యచకితులయ్యారు! దేశ దేశాల జానపద సాహిత్యం నుంచి, ఇతిహాసాల నుంచి, వర్తమాన వైచిత్రిక స్థితిగతుల నుంచి, దైనిక దుర్భర జీవన యవనిక నుంచీ వచ్చిన మరచిపోలేని వినూత్నమైన కథలు తిన్నగా మన మధ్య నిల్చుని మనతో సంభాషించేవి. ఎక్కడెక్కడో ప్రాణం పోసుకుని పరుగులు తీసుకుంటూ పరోపకారి పాపన్న వంటి పాత్రలు మన కోసమే అరుదెంచినట్టు ఉండేది. సున్నితమైన అంశాలతో పిల్లలని, పెద్దలనీ సమానంగా అలరించే ఇరాన్ సినిమాలు అంటే అందరికీ ప్రత్యేకమైన అభిమానం. ఎన్నెన్ని తియ్యని అనుభవాలు... పిల్లలతో పాటు కవులు, కళాకారులు, చిత్రకారులు, పాత్రికేయులు, సినిమా విమర్శకులు, దర్శక నిర్మాతలు, నటీనటులు... ఎందరో ఔత్సాహిక కళాకారులు ఈ హైదరాబాద్ చలన చిత్రోత్సవంలో చురుకుగా పాల్గొనేవారు. దేశ వ్యాప్తంగా వందల సంఖ్యలో పిల్లలు బిరబిరా గలగలా ఉత్సాహం ఉరకలెత్తగా వచ్చి ఈ చిత్రోత్సవంలో పాల్గొనేవాళ్లు. ప్రపంచ వ్యాప్తంగా సృజనాత్మకతకు ప్రతీకలుగా వచ్చిన ఆ చిత్రాలతో ఆ మధ్య వరకు మిలమిలా మెరిసిపోయిన హైదరాబాద్ వెండితెరలు కొన్నేళ్లుగా వెలవెలబోతున్నాయి. అంతమందిని మైమరిపించిన ఆ చిత్రోత్సవాలు ఇప్పుడు ఏమైపోయాయి? హైదరాబాద్ చిత్రోత్సవం అంటేనే అదో భావోద్వేగం... ఆ పరిస్థితి ఇప్పుడు లేదు. అంతటా నిస్తేజం. బంగారు, వెండి ఏనుగులతో ఉత్తమ చిత్రాలను గుర్తించి, గౌరవించిన మన చలన చిత్రోత్సవం ఇప్పుడు ఏకంగా చిరునామా లేకుండాపోయింది! ఎందుకీ దైన్య స్థితి?

# ప్రభుత్వ పాలసీలపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన

పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఏపీని అభివృద్ధి పథంలో నిలుపుతామని చెప్పారు. ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలు ఇచ్చేలా కొత్త విధానాలు అమలు చేస్తామని తెలిపారు.

"రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. అమరావతి, విశాఖ, రాజమండ్రిలో ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటవుతాయి. విజయవాడ, తిరుపతి, అనంతపురంలో టాటా ఇన్నోవేషన్ హబ్ లు వస్తున్నాయి. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల మహిళలు పారిశ్రామికంగా ఎదిగేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తాం.

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. డ్రోన్ దీదీ కేంద్ర పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు డ్రోన్ పైలెట్ గా ట్రైనింగ్ ఇస్తాం. వ్యవసాయ రంగంలో 10 వేల మందికి పైగా మహిళలకు డ్రోన్లపై శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నాం. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలో భాగం ప్రతి ఉత్పత్తికి ఒక క్లస్టర్ ఏర్పాటు చేస్తాం. పండించే పంటకు విలువ జోడిస్తేనే అధిక ఆదాయం పొందవచ్చు. విలువ జోడించడం ద్వారా ఏపీ ప్రపంచానికే ఫ్రూట్ బాస్కెట్ గా అవతరిస్తుంది" అని చంద్రబాబు వివరించారు.

## ఆ ప్రభుత్వం పిల్లల కోసం ఏం చేస్తుందనేది చూడాలి: నారా భువనేశ్వరి

భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు (నవంబరు 14) సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం జరుపుకుంటుండడం తెలిసిందే. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి చిన్నారులందరికీ జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు అంటూ నేడు సోషల్ మీడియాలో స్పందించారు.

పిల్లలను ఎలా చూసుకుంటున్నదనే దానిపైనే ఒక సమాజం అసలు స్వభావం తెలుస్తుందని నెల్సన్ మండేలా పేర్కొన్న విషయాన్ని నారా భువనేశ్వరి ప్రస్తావించారు. ఒక ప్రభుత్వ పాలన ఎలా ఉందో చెప్పాలంటే ఆ ప్రభుత్వం పిల్లల కోసం ఏం చేస్తుందనేది చూడాలి అని అభిప్రాయపడ్డారు.

"చంద్రబాబు గారు... గతంలో బాలల హక్కుల రక్షణకు భారత యాత్ర చేపట్టిన కైలాస్ సత్యార్థి గారితో పాటు వీధుల్లో పాదయాత్ర చేశారు. బాలలపై లైంగిక దాడులు, అక్రమ తరలింపు వంటి చర్యలను అరికట్టేందుకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలతో కలిసి వీధుల్లో పాదయాత్ర చేయడం భారతదేశంలోనే మొదటిసారి. చిన్నారుల పట్ల ఆయన ఎంత నిజాయతీతో, బాధ్యతతో పనిచేస్తారో చెప్పడానికి అదొక ఉదాహరణ.

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులకే కాదు... సమాజం మొత్తానికి ఉంది. ఆ బాధ్యతను నైతికంగా నెరవేర్చడం ద్వారా... రేపటి సమాజాన్ని ప్రపంచం గర్వించేలా తీర్చిదిద్దుదాం" అంటూ నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైలం నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్) లోకకల్యాణంకోసం దేవస్థానం (14,11.2024) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.

ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.

ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.

లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.

అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.

కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.

ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.

కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.

శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.

నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.

కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని



త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..



## బనగానపల్లె శాఖ

గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా నెహ్రూ జన్మదిన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహింపబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్డు మరియు భవనముల శాఖ మంత్రివర్యులు శ్రీ జనార్దన్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి ఇందిరా రెడ్డి జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలకు హాజరయ్యారు.ముందుగా శ్రీమతి ఇందిరా రెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాల తో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ నెహ్రూకు చిన్నపిల్లలంటే చాలా ఇష్టమని ఒక సందర్భంగా ఒక అమ్మాయి నెహ్రూ గారికి ఒక గులాబీ పువ్వును బహుమతిగా ఇవ్వగా అందుకు నెహ్రూ గారు ఈ పువ్వు నేనేం చేస్తానమ్మా నీవే జడలో పెట్టుకోమని చెప్పగా ఆ అమ్మాయి మీ కోటు దగ్గర పెట్టుకోండి అందంగా ఉంటారు అని చెప్పడంతో ఆయన ఆనవాయితీగా ఆ గులాబీ పుష్పమును తనకోటుకు అతికించుకొని కోటు ధరించడం ఆనవాయితీగా మార్చుకున్నారు. అని ఇందిరా రెడ్డి గారు తమ ప్రసంగంలో తెలియజేశారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని కోరుతూ అదే మీరు నాకు ఇచ్చే సన్మానమని తెలియజేశారు. అలాగే బనగానపల్లె పట్టణంలో ప్రతి ఇంటిలో మొక్కలు నాటేలా తద్వారా బనగానపల్లె పట్టణాన్ని పచ్చదనంగా మార్చేలా కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. పిల్లలతో ప్రమాణం చేయిస్తూ మీ తల్లిదండ్రులతో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ గ్రంథాలయం పైన మరో కమ్యూనిటీ హాల్ నిర్మించేలా చర్యలు గైకొనాలని తద్వారా ఆహాలు నందు సాంస్కృతిక కార్యక్రమములు, సాహితీ



సదస్సులు, మరియు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమములు నిర్వహించుకునేలా భవన నిర్మాణం చేపట్టాలని ఇందిరా రెడ్డి కి ,మంత్రివర్యులకు వినతి పత్రం సమర్పించారు. ఇందుకు మంత్రి గారితో మాట్లాడి ఈ విషయంపై చర్యలు చేపడతామని ఇందిరా రెడ్డి గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ ఎం శ్రీరాములు, మరియు బి.డి.సి. ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

# నేటి బాలలే... రేపటి భావి భారత పౌరులు







## - ఆనందోత్సాహాల మధ్య ఘనంగా బాలల దినోత్సవం
## -2023-2024 10వ తరగతి టాపర్స్కు ట్యాబ్, ల్యాప్టాప్లు పంపిణీ

ఆత్మకూరు, నవంబర్14 పల్లె వెలుగు న్యూస్

నేటి బాలలే రేపటి పౌరులని, దేశభవిషత్ బాలల భవిషత్ పైనే ఆధారపడి ఉందని, దేశభవిషత్తు తీర్చిదిద్ది దిశా నిర్దేశకాలను సూచించే నేటి బాలలు దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాలని ఫాదర్ అశోక్ కుమార్ అన్నారు. గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని కరివేన గ్రామంలో ఉన్న డిపాల్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఫాదర్ షిన్స్, వైస్ప్రిన్సిపల్ ఫాదర్ వినీత్, హాస్టల్ వార్డెన్ ఫాదర్ శాంటో ఆధ్వర్యంలో ఆనందోత్సహాల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, దేశ భవిషత్ విద్యార్థుల భవిషత్తైనే ఆధారపడి ఉందన్నారు. బాలలు సక్రమైన మార్గంలో సంస్కారంతో కూడిన విద్యను అభ్యసించి దేశానికి ఉత్తమ పౌరులుగా మారాలని, ఆ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతేనే దేశభవిషత్ ఉన్నతంగా ఉంటుందని అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, నాటికలు, ప్రదర్శనలు ఎంతోగానో ఆకట్టుకున్నాయి. అనంతరం 2023-2024 సంవత్సరంలో 10వతరగతిలో టాపర్నానిలిచినవిద్యార్థులకు ల్యాప్టాప్లు, ట్యాప్లను బహుమతిగా అందజేశారు. ఈకార్యక్రమంలో డీపాల్.పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గన్నారు.

## తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్

**టీడీపీలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసీపీ మాజీ సలహాదారు ఎస్.రాజీవ్ కృష్ణ**

**రాజీవ్ కృష్ణతో పాటు టీడీపీలో చేరిన పలువురు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు**

**పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్**



**విజయవాడ చీఫ్ బ్యూరో నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్** కూటమి ప్రభుత్వ సమర్థ పాలనలో భాగస్వామ్యమయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ తలిగింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, వైకాపా ప్రభుత్వంలో మాజీ సలహాదారుగా పనిచేసిన ఎస్.రాజీవ్ కృష్ణ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. రెండు రోజుల క్రితం ఆయన వైసీపీకి రాజీనామా చేశారు. 2014 ఎన్నికల్లో నిడదవోలు నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున పోటీ చేశారు. రాజీవ్ కృష్ణతో పాటు చాగల్లు జడ్పీటీసీ విజయదుర్గా శ్రీనివాస్, నిడదవోలు జడ్పీటీసీ కొయ్యా సూర్యారావు, కొవ్వూరు జడ్పీటీసీ బొంత వెంకటలక్ష్మి, ధర్మవరం ఎంపీటీసీ జొన్నకూటి కోమలి, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, తాళ్లపూడి సర్పంచ్ నక్కా చిట్టిబాబు, దొమ్మేరు సొసైటీ మాజీ అధ్యక్షులు గారపాటి వెంకటకృష్ణ, ధర్మవరం సొసైటీ మాజీ అధ్యక్షులు ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, దాపర్తి శివప్రసాద్, మర్ని తారక రాము, వల్లూరి సత్యవరప్రసాద్, నీలం వీరభద్రరావు, ఉప్పులూరి రాజేంద్ర కుమార్, ఇమ్మని వీరశంకరం, బండి అశోక్, నల్లా రామ కిషోర్, పామెర్ల నగేష్ కుమార్, నామా సురేంద్ర, వేణు కుమార్ దొప్పలపూడి, ఎన్. దిలీప్ కుమార్, బొల్లిన సతీష్, గారపాటి అభిరామ్, 50 మంది వరకు వైసీపీ నేతలు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి నారా లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. బూతులకు, అసభ్యకర పోస్టులకు వైసీపీ ఒక మోడల్. ప్రజా వ్యతిరేక విధానాలతో ఆ పార్టీ 11 స్థానాలకు పడిపోయింది. భాష ప్రధానం. ప్రజలు మనపై పవిత్ర బాధ్యత పెట్టారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు లేకపోయినా ప్రజాసమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా పనిచేస్తున్నాం. నేనే రాజు, నేనే మంత్రి అనుకోకూడదు. టీడీపీ క్రమశిక్షణ గల పార్టీ. నేతలు స్థానికంగా అందరినీ సమన్వయం చేసుకుని పనిచేయాలి. అందరం కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేద్దాం. రాజీవ్ కృష్ణ భవిష్యత్ నేను చూసుకుంటా. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి సముచిత గౌరవం కల్పిస్తామని, ప్రజల మెప్పు పొందాలని అన్నారు.

రాజీవ్ కృష్ణ మాట్లాడుతూ.. అందరినీ సమన్వయం చేసుకుంటూ పనిచేస్తాం. పార్టీకి ఆస్తిగా మారతాం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ వారికి అన్ని విధాల అండగా నిలుస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ, పశ్చిమగోదావరి జడ్పీ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, కొత్తపల్లి లాల్, అల్లూరి విక్రమాదిత్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**ప్యాపిలి నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్** పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి వేడుకలు ప్యాపిలి శిశు మందిర్ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు.

స్వయం పాలనా దినోత్సవం లో భాగంగా గురువారం చిన్నారులు పాఠశాలను వారే నిర్వహించారు అని ప్రధానాచార్యులు తెలిపారు. అనంతరం చిన్నారులు కూడా ప్రసంగించారు. ప్రధానాచార్యులు తన ప్రసంగంలో భాగంగా నెహ్రూ 1889 సంవత్సరం లో అల్లాహాబాద్ లో జన్మించారని ఉన్నత చదువులంతా విదేశాలలో పూర్తి చేశారని . తల్లి స్వరూప రాణి, తండ్రి మోతిలాల్, భార్య కమలా రాణి వీరి కుటుంబమని . ఈయన అలినోద్యమ నాయకుడు అని అనేక ప్రాజెక్ట్ లు కట్టించారని అనేక నూతన పరిశ్రమలు స్థాపించారని తెలిపారు. స్వతంత్ర సమరంలో పాల్గొన్నారని పంచవర్ష ప్రణాళికలకు రూపాకల్పన చేశారని .అనంతరం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసారు ఈ కార్యక్రమంలో చిన్నారులు ,ఆచార్యులు ప్రభంధకారిణి సభ్యుడు కృష్ణారెడ్డి గారు పాల్గొన్నారు.



# ఇసుక నిల్వ డిపోలకు మినరల్ డీలర్ లైసెన్స్ మంజూరు

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 .పల్లె వెలుగు న్యూస్** ):జిల్లాలో ఇసుక రీచ్ లు లేనందున ఇసుక వినియోగదారుల సౌలభ్యం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రైవేటు వ్యక్తులకు మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎండియల్ లైసెన్స్ డీలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకున్న డీలర్లను లాటరీ డిప్ ద్వారా నిర్ధారించేందుకు నిర్వహించిన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఇసుక వినియోగదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను సూచించిందన్నారు. ఈ మేరకు జిల్లాలో ఇసుక రీచ్ లు లేనందున నంద్యాల, బనగానపల్లి, ఆళ్లగడ్డ, నందికొట్కూరు నియోజకవర్గాలలో ఇసుక నిల్వ కేంద్రాల ఏర్పాటు నిమిత్తం పత్రికా ప్రకటన ఇచ్చి డీలర్ షిప్ దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఇందులో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో 20 మంది దరఖాస్తు చేసుకోగా నలుగురు వ్యక్తులు మాత్రమే డిప్పు ద్వారా ఎంపిక చేసేందుకు అర్హత కలిగి ఉన్నారన్నారు. నలుగురు వ్యక్తులలో లక్కీ డిపో ద్వారా షేక్ అబ్దుల్ కుద్దూస్ కు ఇసుక డిపో లైసెన్స్ మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే బనగనపల్లి లో మద్దూరు రవి మాత్రమే దరఖాస్తు చేసుకోగా అర్హత మేరకు అతనికే మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆళ్లగడ్డలో రామ్ శేఖర్ రెడ్డి, నందికొట్కూరులో అలవాల బాల వెంకట సురేష్ లు దరఖాస్తు చేసుకోగా అర్హత మేరకు ఎం డి ఎల్ లైసెన్స్ మంజూరు చేస్తున్నామన్నారు. ఇసుక నిల్వ కేంద్రాలలో ప్రతిరోజు కనీసం ఐదు టన్నుల ఇసుక నిలువ పెట్టుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం సిమెంట్ రోడ్లు, బిటి రోడ్లు, గుంతలు పూడ్చడం, గృహ నిర్మాణాలకు ఇసుక పెద్ద మొత్తంలో అవసరం అవుతుందని ఈ మేరకు ఇసుక వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా నిల్వ కేంద్రాలలో ఇసుక నిల్వ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇసుక నిల్వ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నిరంతరం



నిఘా ఉంచుకోవాలన్నారు. నంద్యాల, బనగానపల్లెలో టన్ను ఇసుక 884 రూపాయలు, ఆళ్లగడ్డలో టన్ను ఇసుక 719 రూపాయలు, నందికొట్కూరులో టన్ను ఇసుక 744 రూపాయల చొప్పున ప్రభుత్వం నిర్ణయించిన ధరకే వినియోగదారులకు ఇసుక విక్రయించాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన భూగర్భ గనుల శాఖ ఏడి వేణుగోపాల్, ఆర్డీఓ విశ్వనాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, గ్రౌండ్ వాటర్ డిడి రఘురాం, డిపిఓ జమీవుల్లా, ఆర్టీఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల సాగును ప్రోత్సహించండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 . పల్లె వెలుగు న్యూస్** ):జిల్లాలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు రైతుల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం పాణ్యం మండలం అనపూరు గ్రామంలో మిబిల్స్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద చిరుధాన్యాలను క్రమబద్ధీకరించి మార్కెటింగ్ కల్పించేందుకు శ్రద్ధ తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. నందవరం చౌడేశ్వరి రైతు ఉత్పత్తిదారుల సాగు చేసిన జామ తోటను కలెక్టర్ పరిశీలించారు. నవీకరణ పద్ధతులు, మార్కెటింగ్ , సమీకృత యాజమాన్య పద్ధతులపై రైతులను ప్రోత్సహించాలన్నారు. అధిక దిగుబడి, ఆదాయం వచ్చే ఉద్యాన పంటల సాగు చేపట్టేందుకు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించండి



### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 .పల్లె వెలుగు న్యూస్** 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో అందరికీ క్యాన్సర్ వ్యాధి పరీక్షల నిర్వహణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ సంబంధిత క్యాన్సర్ వ్యాధి పరీక్షలు చేయించుకుని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి తగిన సలహాలు, చికిత్సలు తీసుకోవడం వల్ల ద్వారా భవిష్యత్తులో జరిగే దుష్పరిణామాలను నివారించుకోవచ్చున్నారు. ప్రస్తుతం మన జీవన విధానంలో ఆరోగ్య అలవాట్లు మారుతున్న నేపథ్యంలో నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ మొదలైన అసంక్రమిక వ్యాధులు అధికంగా వస్తున్నాయన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు ఒక బృందంగా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ప్రాథమిక పరీక్షలు నిర్వహించలాన్నారు. వ్యాధి నిర్ధారైన వ్యక్తులను సంబంధిత డాక్టర్లకు వైద్య చికిత్సల నిమిత్తం చూపించాలన్నారు. అనంతరం క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ గుర్తించిన మహిళను కలెక్టర్ పరామర్శించారు. అలాగే 18 సంవత్సరాలు పైబడిన వారికి మధుమేహం,

రక్తపోటు పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. డీఎంహెచ్వో వెంకటరమణ, డాక్టర్లు జగదీష్, కాంతారావు, శ్రీజ, అఫ్రాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేదవతి గుండ్రేవుల ఆర్డీఎస్ నీటిప్రాజెక్టులకు నిధులు కేటాయింపు

### -టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

**మంత్రాలయం న్యూస్ :** కర్నూలు పశ్చిమ ప్రాంతాల్లో ఉన్న వేదవతి గుండ్రేవుల , ఆర్డీఎస్ నీటి ప్రాజెక్టులకు టీడీపీ ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందని టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. గురువారం మంత్రాలయంలోని భూరమణ కళ్యాణ మండపంలో విలేకరులతో మాట్లాడుతూ, కర్నూలు పశ్చిమ ప్రాంతాల్లో ఉన్న నీటి ప్రాజెక్టులకు మహర్దశ రాబోపోతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో వేదవతి , గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలేదన్నారు. ఈరోజు అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేదవతి , గుండ్రేవుల, ఆర్డీఎస్

నిధులు కేటాయించడం జరిగిందని , అందుకు పశ్చిమ ప్రాంత రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అన్నారు. కర్నూలు పశ్చిమ ప్రాంతాల్లో ఉన్న ఆలూరు , ఆదోని , మంత్రాలయం , పత్తికొండ నియోజకవర్గాల్లో వలసలు ఎక్కువాయ్యాన్నారు. అభివృద్ధి జరగాలంటే ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు . వేదవతి గుండ్రేవుల ,ఆర్డీఎస్ ప్రాజెక్టులను పూర్తి చేసి పశ్చిమ ప్రాంత రైతులకు సాగునీరు , తాగునీరు అందిద్దామన్నారు. రాఘవేంద్రస్వామి దర్శనాన్ని వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని మంత్రాలయం నది పై చిన్న బ్రిడ్జి అండ్ బ్యారేజ్ ని నిర్మించేందుకు కర్ణాటక భక్తులు సహాయం అందించేందుకు ముందుకు రావడం జరిగిందని , వాళ్ల పైభాగాన్ని నిర్మించాలని అడుగుతున్నారని , మనం కింది భాగంలో నిర్మించుకుంటే నదిలో నీళ్లు పుష్కలంగా ఉండి నీటి ఇబ్బందులు ఉండవని, త్వరలోనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి తీసుకువెళ్ళాన్నారు. మొన్న కోసిగి మండలం కామన్ దొడ్డి గ్రామంలో గ్రామ సర్పంచ్ 8వ తరగతి చదువుతున్న బాలిక పై అత్యాచారానికి పాల్పడడం దారుణమని , ఇలాంటి అరాచకాలు వాళ్ళు చేసి అసెంబ్లీ మా పై దుమ్మెత్తి పోయడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మద్దతుగా నిలబడి



రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. అంతకు ముందు భూ రమణ కళ్యాణ మండపంలో నియోజకవర్గ బిసి సెల్ జనరల్ సెక్రటరీ వట్టేప్ప నరసింహ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పన్నగా వెంకటేష్ స్వామి,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు అమర్నథ్ రెడ్డి , జాన్లే ప్రకాష్ , సీనియర్ నాయకులు వగరుర్ అబ్దుల్ , హండే హనుమంతు , కృష్ణమోహన్ రెడ్డి , మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి , బెస్త పవన్ కుమార్ , ఏబు , మంత్రాలయం మండల టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు బహుమతులు అందజేత



**కోసిగి మండలం పల్లె వెలుగు న్యూస్ :**

దొడ్డి బెళగల్ గ్రామం లో ఈరోజు స్కూల్ పిల్లలకు బహుమతులు ఇవ్వడం జరిగింది... దొడ్డి బెళగల్ గ్రామం లో జెడ్ పి హెచ్ స్కూల్ నందు హెచ్ఎం జైన్ కుమారి మేడం చేతుల మీదుగా పిల్లలకు అందించడం జరిగింది అలాగే ప్రతి విద్యార్థులు క్రీడ రంగాలలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆశించి లక్ష్మారి పాయల శివప్ప ముందుండి స్పాన్సర్ చేయడం జరిగింది. అక్కడ ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రతి ఒక విద్యార్థికి అందించడం జరిగింది..







# శ్రీశైలం పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించిన భక్తులు

**శ్రీశైలం . నవంబర్ 14. పల్లె వెలుగు న్యూస్:**శ్రీశైలంలో కార్తీకమాసోత్సవాలు సందర్భంగా

కార్తీకమాసంలో గురువారం భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు.

అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు.దర్శనం ఏర్పాట్లు

కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

దర్శనం ఏర్పాట్లు

వేకువజామున గం.3.00లకు ఆలయద్వారాలు తెరచి, ప్రాత:కాల పూజల అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంకాలం గం. 4.00ల వరకు దర్శనాలు కల్పించారు.




# దేశం గర్వించదగ వ్యక్తి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ.



**బేతంచెర్ల నవంబర్ 14( పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మండలం గోర్లగుట్టగ్రామము ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి రెడ్డి ఆధ్వర్యంలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని, బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయుడు నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా స్మృతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీకి ముఖ్య శిష్యుడిగా ఉంటూ, స్వాతంత్ర్యం అనంతరం భారత దేశ ప్రధాన మంత్రిగా,దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన నవ భారత నిర్మాత నెహ్రూ అని, పంచశీల ప్రబోధకుడిగా, అలీన ఉద్యమ పితామహుడిగా, పంచవర్ష ప్రణాళికల ప్రాణదాతగా, చరిత్ర సృష్టించారని, గులాబీలన్నా, పిల్లలన్న చాలా ఇష్టమని, పిల్లలు ప్రేమతో చాచాజీ అని పిలిచేవారని, శాంతి, అహింసకు ఎనలేని కృషి చేశారని, ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలతో పోల్చిన దార్శనికుడని శ్లాఘించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులచే,



వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫర్హత్ జహాన్, నసీం, మారుతీ దేవి, శివ కుమార స్వామి, మురళి, సచివాలయం వార్డ్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ శ్రావణి, మద్దయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ర్యాంకు సాధించడమే లక్ష్యంతో పనిచేయండి.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్** కంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతి ఉన్నత స్థానం సాధించడమే లక్ష్యంతో అందరూ పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల పై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో గురువారం కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతి నగరం దేశంలోనే ఉన్నతమైన స్థానాల్లో నిలిచిందని అన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే పోటీల్లో కూడా ఉత్తమ స్థానం సాధించేలా అందరు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా వాటర్ ప్లస్ పోటీలలో, చెత్త రహిత నగరాల్లో ఇచ్చే సెవెన్ స్టార్ రేటింగ్ లోను ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. నగరంలో వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, నగరంలో ఎక్కడ చెత్త కుప్పలు లేకుండా చూడాలన్నారు. నగరంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లు అన్ని వినియోగం లో ఉండాలని అన్నారు. నగరంలోని అన్ని డివైడర్లు మధ్యలో మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని అన్నారు. అన్ని కూడళ్లను సుందరీకరించాలని అన్నారు. అలాగే నగరంలోని డివైడర్లు, గోడలకు పెయింటింగ్స్ చేయించాలని అన్నారు. రోడ్లలో ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని ఉత్తమ ర్యాంకు సాధించేలా కృషి చేయాలని అన్నారు .ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు, టౌన్ ప్లానింగ్, మెప్మా అధికారులు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



# డోన్ లో ఘనంగా బాలల దినోత్సవం

## విద్యార్థులు చక్కగా చదువుకుని, భవిష్యత్తులో రాణించాలి

**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :14** పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నేడు బాలల దినోత్సవం జరుపుకుంటారు. పుట్టుకతోనే శ్రీమంతుడు అయిన నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టం అంతేగాక ఆయన ధరించే కోటుకు గులాబీ పువ్వు ను ధరిస్తారు. నెహ్రూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి, మహాత్మా గాంధీ వెంట నడిచాడు. జైలుకు వెళ్లిన నెహ్రూ అక్కడ డిస్కవరీ ఆఫ్ ఇండియా గ్రంథ రచన చేశారు. ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి పంచశీల సూత్రాలను చేపట్టి, బహుళార్థక సాధక ప్రాజెక్టులు చేపట్టారు.అందులో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఒకటి. 1947 నుండి 1964 వరకు ఎక్కువ కాలం ప్రధాన మంత్రి గా పనిచేశారు. ఆ తర్వాత తన కూతురు ఇందిరాగాంధీ రాజకీయ రంగం లో




ప్రవేశించి మొదటి మహిళా ప్రధానమంత్రి గా పనిచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ ఎన్ కాలనీ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తొగట సురేష్ బాబు ని ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుతో పాటు క్రమశిక్షణ నేర్చుకుని రాణించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా తీసుకున్న మెమొంటో, మెడల్, సర్టిఫికెట్ లను ప్రదర్శించారు. విద్యార్థులు చక్కని నృత్య ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకట లక్ష్మీ, అల్లిపీరా,రాధ, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, ముని రాజు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# మా నాన్న చావుకు కారణమైన పొదుపు సీసీ,ఏపీఎం లపై చర్యలు తీసుకోవాలి : చైతన్య




**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :14** డోన్ మండలం కొత్తబూరుజు గ్రామంలో బుక్ కీపర్ గా పనిచేస్తున్న వెంకటరామిరెడ్డి పొదుపు సిసి ఏపీఎం లు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన పదవికి రాజీనామా చేయాలని ఒత్తిడి చేయడంతో మృతి చెందడని ఈ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కూతురు చైతన్య,వైఎస్ఆర్సిపి నాయకులు మీడియా ద్వారా తెలిపారు. ఆయన మృతి చెందాడాన్న విషయం తెలుసుకున్న డోన్ మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కొత్తబురుజు బుక్ కీపర్ గా పొదుపు మహిళలకు సేవలు అందిస్తున్న వెంకటరామిరెడ్డిని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ ఉన్న సిసి ఈశ్వరమ్మ, ఏపీఎం మల్లికార్జున లు ఊరిలో దండోరా వేసి ఆయనకు తరచూ ఫోన్లు చేసి బుక్ కీపర్ పదవికి రాజీనామా చేయాలని ప్రతిరోజు ఒత్తిడీలు తేవడం వల్లనే ఆయన మృతి చెందాడని రాజకీయ ఒత్తిళ్లతో ఆయన చావుకు కారణమైన వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారిపై చర్యలు తీసుకొని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రజల కోసం సేవ చేసే వారిపై రాజకీయపరమైన ఒత్తిళ్లు తీసుకురావడం సబాబు కాదని వారు తెలిపారు. మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు ఎంపీపీ రేగాటి రాజశేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లంపల్లె రామచంద్రుడు,జడ్పిటిసి రాజ్ కుమార్,సహకార బ్యాంక్ చైర్మన్ తిరుమలేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చిన్నపూజల్ల రామచంద్రారెడ్డి,పెద్దపూజల్ల కమతం భాస్కర్ రెడ్డి, దొరపల్లె చిరంజీవి,ఇతర సిపి నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ బేతంచెర్ల నూతన మండల కమిటీ ఎన్నిక



**బేతంచెర్ల నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్.** బేతంచెర్ల పట్టణంలోని సిఐటియు కార్యాలయంనందు సిపిఎం పార్టీ మండల 3వ మహాసభలు నిర్వహించడం జరిగింది. సిపిఎం పార్టీ బేతంచెర్ల మండల 3వ మహాసభ సందర్భంగా నూతన మండల కమిటీని జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.నాగరాజు,జిల్లా నాయకురాలు జి.షేభారాణి, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య, వి.సుబ్బరాయుడు ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ఎం.మధు శేఖర్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుగా ఎన్. వెంకటరమణ, మల్లికార్జున,తిమ్మయ్య,పి.రామ మోహన్, జ్యోతి, ఎన్.కె నాగలక్ష్మి, పుష్పావతి, అర్జున్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ సిపిఎం పార్టీని బేతంచర్ల మండలంలోని గ్రామాలలో సమస్యలు గుర్తించి, నిరంతర ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని, సిపిఎం పార్టీని బేతంచెర్ల మండలంలో మరింత బలోపేతం చేయాలని నూతన కమిటీకి తెలిపారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం.




**వెలుగోడు నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్**వెలుగోడు పట్టణంలోని గ్రంథాలయంలో గురువారం టిడిపి మండల అధ్యక్షులు అన్నారపు శేషి రెడ్డి, గ్రంథాలయ అధికారిని సుమలత నెహ్రూ చిత్రపటానికి, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు విగ్రహానికి పూలమాలలు వేసి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానానికి ,విరామకాల సద్వినియోగానికి విశేష జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలే భాండాగారాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముల్లా అబ్దుల్ కలాం, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్ ఖాన్, మైనారిటీ నాయకులు అమీర్ హంజా, హిదాయత్ అలీ ఖాన్, బాల శంకర్ రెడ్డి, బలుస రాము, అబ్దుల్లాపురం బాషా, టైలర్ సయ్యద్, పంచాయతీ సెక్రెటరీ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఉడుములపాడు గ్రామం లో ఎన్ సి డి సి డి 3.0 కార్యక్రమం



**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ : 14** డోన్ మండల పరిధిలోని ఉడుముల్లపాడు గ్రామంలో చిన్న మల్కాపురం వైద్యా అ ధికారి డాక్టర్ ఎన్ చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఎన్ సి డి సి డి 3.0 కార్యక్రమం నిర్వహించారు.18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.నోటి క్యాన్సర్లు,రొమ్ము క్యాన్సర్లు,గర్భాశయ క్యాన్సర్లు,గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు చెన్నయ్య,ప్రభాకర్,విజయలక్ష్మి,ఆరోగ్య కార్యకర్తలు ఆనందరావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం పురస్కరించుకొని పేద విద్యార్థులకు చేయూత



**పల్లె వెలుగు న్యూస్ నవంబర్ :14** డోన్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ నందు ఉన్న ఉర్దూ పాఠశాల నందు చదువుతున్న 50 మంది పేద విద్యార్థులకు పలక,నోటుబుక్కు, పెన్సిల్ పలు రకాల చదువుకు ఉపయోగించే వస్తువులను షేమిమ్ బేగం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు చదువుకొనుటకు ఉపయోగించే వస్తువులను ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు చదువుకోని మంచి ఉద్యోగాలలో నైపుణ్యతను ప్రదర్శించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షబానా,మాధవి, నూరు మహమ్మద్,పాఠశాల ఉపాధ్యాయులు,పిల్లలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే విద్యార్థులను రెడ్ క్రాస్ కార్యక్రమాలపై భాగస్వాములను చేద్దాం

### - జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్ధనరెడ్డి




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 .పల్లె వెలుగు న్యూస్విద్యార్థి దశ నుండే విద్యార్థులను రెడ్ క్రాస్ కార్యక్రమాలలో భాగస్వాములను చేద్దామని జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్ధనరెడ్డి పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డిఇఓ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండే ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని కలిగి ఉండాలని రెడ్ క్రాస్ లాంటి సంస్థలలో సమాజసేవ కార్యక్రమాలతో పాటుగా భవిష్యత్తుకు ఉపయోగపడే అంశాలపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేయడం, ఇందులో విద్యార్థులను భాగస్వాములు చేయడం చాలా అభినందన విషయమని కొనియాడారు. ప్రపంచ సైన్స్ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం , బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఈనెల 11న రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మినీ ఆడిటోరియం నందు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ట్రెజరర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, ఆర్గాన్ డొనేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ తదితరులు పాల్గొన్నారు. మన దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవయవదానంపై సమాజంలో ఎలా అవగాహన కల్పించాలి- అందులో విద్యార్థుల పాత్ర అనే అంశంపై తెలుగు, ఇంగ్లీష్ మద్యమాలలో ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీలలో ప్రైవేట్ పాఠశాలల తరఫున తెలుగు మాధ్యమంలో శ్రావణి, గురురాజా స్కూలు ప్రథమ, దీక్షిత గుడ్ షెఫర్డ్ స్కూల్ స్కూల్ ద్వితీయ, సునయన జ్యోతి సీబీఎస్ఈ స్కూల్ కోవెలకుంట్ల తృతీయ, సమీరా గుడ్ షెఫర్డ్ స్కూల్ స్కూల్ కన్సోలేషన్, అలాగే ఇంగ్లీష్ మాధ్యమంలో తేజస్విని గుడ్ షెఫర్డ్ స్కూల్ ప్రథమ బహుమతి, మనస్విని సంకల్ప్ స్కూల్ ద్వితీయ, ప్రణతి ఎల్ కె ఆర్ స్కూల్ తృతీయ, ఫాజిల్ మాస్టర్ స్కూల్ కన్సోలేషన్ సాధించగా, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో లిఖిత గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ ప్రథమ బహుమతి, ఆఫ్రిన్ ఏపీ మోడల్ స్కూల్ నంద్యాల ద్వితీయ, శ్రీకాంత్ బేతంచెర్ల గురుకుల పాఠశాల తృతీయ, నిరంజన్ ఏపీ మోడల్ స్కూల్ సిరివెళ్ల కన్సోలేషన్ ఇంగ్లీష్ మద్యమంలో సాధించారు.అలాగే తెలుగు మాధ్యమంలో శేషాద్రి గురుకుల పాఠశాల బేతంచెర్ల ప్రథమ, హరిస్మిత గురుకుల పాఠశాల నెరవాడ, ద్వితీయ, జయలక్ష్మి ఎస్ పిజి స్కూల్ తృతీయ, లాస్య ఈర్నపాడు జడ్పీ స్కూల్ కన్సోలేషన్ సాధించారు.పర్యావరణ పరిరక్షణలో కృత్రిమ మేధాపాత్ర అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీలలో రాజేష్ సిరివెళ్ల మోడల్ స్కూల్ ప్రథమ, నిశాంత్ నాయక్ బేతంచర్ల, గురుకుల పాఠశాల ద్వితీయ, నాగ వర్షిత, ఈర్నపాడు జడ్పీ స్కూల్ తృతీయ, ప్రభుత్వ బాలికల పాఠశాల నంద్యాల ముస్కాన్ కన్సోలేషన్ బహుమతులు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో సాధించగా, పల్లవి గురురాజ స్కూల్ ప్రథమ, ఉష గెలివి స్కూల్ ద్వితీయ బహుమతి, సుహానా శాంతినికేతన్ తృతీయ బహుమతి, సుమయ్య గుడ్ షెఫర్డ్ స్కూల్ కన్సోలేషన్ బహుమతులు సాధించారు.ఉపన్యాస పోటీలలో ప్రతిభ చూపిన స్కూల్ టాపర్ లందరికీ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.




## సాధన తోనే విజయాలు

### -రాయలసీమ జోన్ క్రీడభారతి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 . పల్లె వెలుగు న్యూస్:నంద్యాల పట్టణం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల క్రీడా క్రీడా మైదానంలో క్రీడభరితి ఆధ్వర్యంలో షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు దిగ్విజయంగా ముగిసిన షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో విజేతలగా నిలిచినటువంటి క్రీడాకారులకు బహుమతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి రాయలసీమ జోన్ క్రీడాభారతి అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణారెడ్డి క్రీడాభారతి అధ్యక్షుడు శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి హేమంత్ ఉపాధ్యక్షులు మహేశ్వరమ్మ ట్రెజరర్ రమేష్ బ్యాడ్మింటన్ కోచ్ నాగార్జున రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.ముఖ్యఅతిథి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ క్రీడాభారతి వలన మన నంద్యాల పట్టణంలో జిల్లా రాష్ట్రస్థాయి క్రీడలకు ప్రోత్సహిస్తుంది బ్యాడ్మింటన్ విభాగంలో విజేతలకు బహుమతులను అందజేశాడు




# ప్రజా సమస్యలు పరిష్కరించాలి. సిపిఎం

జూపాడుబంగ్లా నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అలాగే సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ జూపాడుబంగ్లా మండల కన్వీనర్ కర్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ కి సమస్యలతో కూడినది పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేసిన విద్యుత్ ఛార్జీలు సామాన్య పేద మధ్యతరగతి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కూలీలకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలు నియంత్రించాలని అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 వేలు ఇవ్వాలని విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ ఉద్యోగుల తొలగింపు విరమించుకోవాలని అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం స్వచ్ఛభారత్ కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు శ్రీనివాసులు ,రామిరెడ్డి, ఆకుల రాముడు శివ,



శ్రీకాంత్, ఆచార్య, నాగయ్య, అంజమ్మ, రాజమ్మ,సులోచనమ్మ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకే కార్మికులు, ఉద్యోగులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 .పల్లె వెలుగు న్యూస్):కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజలకు సేవలు చేస్తున్న రంగాలను పెట్టుబడిదారులకు కార్పొరేషన్ లాభాలను అర్జించుకోండని తలుపులు తెరవడం వలన ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు అంధకారమైందని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే అంటూ ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే జోనల్ కాన్ఫరెన్సు జయప్రదం చేయడం కోసం ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి ప్రారంభమైన కళాజాత నంద్యాలకు విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం కళాజాత బృందానికి పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ రమేష్ బాబు,అధ్యక్షులు వి ఆర్ యస్ శుక్ల, ఎల్ ఐఎ ఎఫ్ఎస్ఈ జెడ్ యూనీయన్ నాయకులు శ్రీనివాసరెడ్డి సిఐటియు పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, కోశాధికారి పి వెంకట లింగం లతోపాటు సిఐటియు నాయకులు, కార్యకర్తలు ఎల్ఐసి ఉద్యోగులు ఏజెంటు లు పాల్గొనడం జరిగింది. కళ జాత ప్రధాన ఉద్దేశం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి ప్రభుత్వం చేయాల్సిన కర్తవ్యాల తో పాటు ప్రజలకు ఏ విధమైన సేవలు అందిస్తున్నామో నాటిక ద్వారా వివరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎల్ఐసి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి రమేష్ బాబు అధ్యక్షత వహించగా అనంతరం నంద్యాల ఎల్ఐసి మేనేజర్ విజయ్ కుమార్ సిఐటియు పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్ లియాఫీ ఏజెంట్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి లో మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి ప్రభుత్వాలు కృషి చేయాలి తప్ప ప్రైవేట్ పరం చేయడం ద్వారా సమాజం చాలా నష్టపోయే ప్రమాదం ఉందని సమాజంలో ఉన్న ప్రజలంతా ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడి పెడుతున్నారంటే రాబోయే కాలంలో తన కుటుంబాన్ని కాపాడుకునేందుకే ఆలోచన చేస్తున్నారని అలాకాకుండా ప్రైవేటు సంస్థలలో పెట్టుబడి పెడితే ఎప్పుడు దివాలా తీసి బోర్డు తిప్పేసి వెళ్లిపోతారా అనే భయంతో ఇతర ఇన్సూరెన్స్ లు ఎన్ని ఉన్నా ఎల్ఐసి ని ప్రజలంతా ఆదరించి అగ్రస్థానంలో నిలిపి లాభాలను చేకూర్చేలా ప్రజలు సహాయం చేస్తున్నారని ప్రజలకు అదే విధంగా ఏ విధమైన ఇబ్బందులు కలకుండా ఎవరి



మధ్యవర్తిత్వం లేకుండా స్వేచ్ఛగా ఇన్సూరెన్స్ చేస్తూ వారి మరణం అనంతరం వారి కుటుంబానికి అందేలా చేయడం జరుగుతుందని అన్నారు ప్రభుత్వానికి అప్పు ఇచ్చే అంత లాభాల్లో ఉన్న ఎల్ఐసి ని ప్రైవేట్ పరం చేయడం దుర్మార్గమని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో బ్యాంకులు రైల్వే విమానయానం రక్షణ అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులంతా ఐక్యమై కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని ఈ పోరాటాలను బలోపేతం చేయడం కోసం కార్మికులంతా కలిసి ఉద్యోగులతో ఉద్యమాలను ఉధృతం చేయాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు.

# ఘనంగా బాలలదినోత్సవ వేడుకలు








నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 . పల్లె వెలుగు న్యూస్):బాల అకాడమీ రవీంద్ర పాఠశాలలో బాలలదినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులైన డాక్టర్ ఇంటి ఆదినారాయణ ,పాఠశాల ఫౌండర్ గౌరవనీయులైన కొండయ్య , కొప్పుల. ప్రసాద్ విచ్చేసారు. నెహ్రు చిత్రపటానికి పూలమాల అలంకరించారు. ముందుగా డాక్టర్ ఇంటి ఆదినారాయణ మాట్లాడుతూ నేటి తరానికి నేహ్రుగారి జీవితం ఒక ఆదర్శప్రాయం అని పిల్లలు చిన్నప్పటి నుంచి మంచి విలువలను అలవర్చుకొని దేశానికి ఉన్నత విలువలు కలిగిన పౌరులుగా ఉండాలని తెలియజేసారు.ఈ కార్యక్రమానికి విచ్చేయడము ఆనందకరంగా ఉందని తెలియజేసారు. పాఠశాల ఫౌండర్ కొండయ్య మాట్లాడుతూ నెహ్రుగారు పిల్లల విద్య గురించి వారి బంగారు భవిష్యత్తు గురించి నేటి బాలలే రేపటి పౌరులు అని తెలియజేశారని పిల్లల ఉన్నతి కి కృషి చేసారని తెలియజేసారు.కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ నెహ్రు జీవితాన్ని నేటి పిల్లలు మనస్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేస్తూ పిల్లల గురించి ఒక కవితను వినిపించి స్కూల్ గ్రంధాలయానికి కొన్ని పుస్తకాలను అందజేసారు. పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ , నెహ్రుకి చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన వారి గురించి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. చిన్నారి చేతులు పనులు చేసి అలసిపోకూడదని వారు బాగా చదివి మంచి పౌరులుగా మెలగాలని వారి ఆశయం అని తెలియజేశారు. ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ పండిట్ నెహ్రు మన భారతదేశానికి మొదటి ప్రధాని అని, వారు మహాత్మగాంధీ అడుగు జాడలలో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేశారని తెలిపారు. నెహ్రుగారు బారిస్టర్ పట్టభద్రుడని కాని ఆయనకి ప్రజాసేవ చేయాలని బలమైన కోరికవల్ల రాజకీయాలలోకి ప్రవేశించి ప్రజాసేవ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలువైన మాటలను మననం చేశారు.ఇంతమంచి మాటలు చెప్పిన ఆయనకు ఎప్పటికి గుండెలలో నిలుపుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులని అభినందించి వారికి మిఠాయిలు పంచి పెట్టారు. ఆటలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ముఖ్య అతిధులకు గౌరవంగా సన్మానం చేసారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు






### చాచా నెహ్రూ కి ఘన నివాళి

### నెహ్రూ సేవలు మరువలేనివి

ఆత్మకూరు నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్ఆత్మకూరు పట్టణంలోని జి పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో హెడ్మాస్టర్ చాంద్ బాషాఆధ్వర్యంలోనిర్వహించిన బాలల దినోత్సవవేడుకలకు ముఖ్యఅతిథిగా పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపిల్లలనువిద్యావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉంచుకోవాలని, తల్లిదండ్రుల భావాలను పిల్లలు అర్థం చేసుకొని చదవాలన్నారు. విద్యార్థులు చెడుకు దూరంగా ఉండి ఆదర్శభావాలను అలవర్చుకోవాలని, ఉన్నత విద్యను అభ్యసించడం వల్ల శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశాన్ని ప్రపంచ దేశాల్లో మొదటిస్థానంలోనిలపాలన్నారు. నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకోవడం చాలాసంతోషంగాఉందన్నారు.విద్యార్థులునెహ్రూఅడుగుజాడ ల్లో నడవాలని సూచించారు. బాలలహక్కులనుకాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు .నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేని అన్నారు. విద్యార్థులు సాంస్కృత కార్యక్రమాలు, నాటికలు, వేషధారణలు, నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా కేకులు కట్ చేసి బాలల దినోత్సవం జరుపుకున్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థినీ , విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమొంటో బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ సర్వీసెస్ పై అవగాహన

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్నంద్యాల నెరవాడ శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల యందు సివిల్ సర్వీసెస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. హైదరాబాద్ కు చెందిన లా ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీ కి చెందిన బాలాజీ వక్త గ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ అనేది భారతదేశంలో అత్యున్నతమైన హోదా కలిగిన వ్యవస్థ విద్యార్థులు ఆ దిశగా ఆడుగులు వెయ్యాలని కోరారు. వక్త బాలాజీ మాట్లాడుతూ సివిల్ సర్వీస్ నియామక ప్రక్రియ పై విద్యార్థులకు పూర్తిగ ఆవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమంలో డా.బి.శేషయ్య, డీన్ డా. దేవిడ్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రాజశేఖర్, లావణ్య, మధుశేఖర్, మొదటి సంవత్సర బి.టెక్ విద్యార్థులు పాల్గోనడం జరిగినది.







# సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయండి



**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 . పల్లె వెలుగు న్యూస్**సహకార సంఘాలలోని లోటుపాట్లను అధిగమించి సహకార సంస్థల బలోపేతానికి సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని జెవిఆర్ నగర్ హౌస్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ ఆవరణంలో 71 వ అఖిలభారత సహకార సంఘాల వారోత్సవాలలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సహకార పతాకాన్ని ఆవిష్కరించి జిల్లాలో అఖిల భారత సహకార ప్రారంభోత్సవాలను ప్రారంభించారు. జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య, జేవిఆర్ నగర్ సిహెచ్ బిఎస్ సంఘ అధ్యక్షులు నారాయణ, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జనరల్ మేనేజర్ శివలీల, విజయ డైరీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, కోయిలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు సముద్రాల శ్రీనివాసరావు, రాష్ట్ర సహకార యూనియన్ ప్రతినిధి ఎన్ నర్సింహారెడ్డి, సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు, గ్రామ ఐక్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి అన్ని సంఘాల పాలకవర్గ సభ్యులు, సహకార శాఖ అధికారులు, బ్యాంకు సిబ్బంది, ప్రాథమిక సహకార సిబ్బంది తమ వంతు కృషి చేయాలన్నారు. సహకార చట్టాలకు, బైలాలకు సంఘ సభ్యులు లోబడి పనిచేస్తూ సహకార సంఘాల అభివృద్ధికి దోహదం చేయాలని కలెక్టర్ తెలిపారు. సహకార సంస్థల నిర్వీర్యానికి అవకాశం ఇవ్వకుండా సహకార సంస్థలలోని లోటుపాట్లను అధిగమించి అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. సంఘాలలోని ఆడిట్ విచారణ అంశాలలో తప్పు చేసిన వ్యక్తులకు దండన ఇవ్వడంలో కూడా సహకార సంఘాలు వెనకబడ్డాయన్నారు. సహకార సంఘాల కంటే కమర్షియల్ బ్యాంకులు ఆర్థికంగా ఎంతో ముందుకు వెళ్తున్నాయన్నారు. సహకార సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు అన్ని అన్ని సంఘాల పాలకవర్గ సభ్యులు, సహకార అధికారులు సమిష్టి కృషిచేసి సహకార సంఘాల బలోపేతానికి విశేష కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. అలాగే 71 వ అఖిలభారత సహకార సంఘాల వారోత్సవాలను ఈనెల 20వ తేదీ వరకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అంతకుముందు సహకార గీతాలాపనలో పాల్గొన్న విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.

## సంగమేశ్వరంలో కార్తీక శోభ

**-భక్తుల ప్రత్యేక పూజాకార్యక్రమాలు**



**కొత్తపల్లి: నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్**మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సప్తనది సంగమేశ్వరంలోని ఉమామహేశ్వరాలయంలో కార్తీకశోభ నెలకొంది. కార్తీక మాసం కావడంతో తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గురువారం లలితాదేవి అమ్మవారికి, శివలింగానికి ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. భక్తులు ముందుగా కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం దేవతామూర్తులకు పూజా క్రతువులు నిర్వహించారు. అదేవిధంగా కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం నుంచి వచ్చిన మహిళా భక్తులు సంగమేశ్వరంలో పార్థీవలింగ పూజాకార్యక్రమాలు చేశారు.



## రఫీ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను ప్రారంభం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 . పల్లె వెలుగు న్యూస్:**నంద్యాల స్థానిక సంజీవ నగర్ దగ్గర ఉన్న శాంతినికేతన్ స్కూల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన రఫీ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల నిర్వాహకుడు డాక్టర్ ఎస్ మహమ్మద్ రఫీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని రఫీ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్ అధినేత సుధాకర్ , జాకీర్ హుస్సేన్ , జైలాన్ , ఇసుక చాంద్ , వేద సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 .పల్లె వెలుగు న్యూస్**:నంద్యాల హరిజన పేటలో ఉన్న ప్రభుత్వ మహాత్మా గాంధీ ప్రాథమిక పాఠశాల నందు చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు నెహ్రూ చేసిన సేవలను గుర్తు చేశారు. ఐఎంఏ సెక్రెటరీ డాక్టర్ పనిల్ కుమార్ ,చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నయన్ బాబా దేశభక్తి పట్ల స్వాతంత్ర ఉద్యమంలో నెహ్రూ సేవలను కొనియాడుతూ పిల్లలకు చిన్నచిన్న ప్రశ్నలతో ఆకట్టుకుంటూ బహుమతులను ఇవ్వడం జరిగింది.పిల్లలకు అవసరమైన పుస్తకాలు, నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు అలాగే మిఠాయిలు పంపిణీ జరిగింది.స్కూల్ టీచర్లు గాలయ్య, నాయుడు, మల్లికార్జున, సరోజమ్మ , పాఠశాల బాలలు పాల్గొన్నారు

# ఆంద్ర ప్రదేశ్ వ్యవసాయ ఉద్యోగుల సంఘం సమావేశాం

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 . పల్లె వెలుగు న్యూస్**:ఆంద్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయం లో వ్యవసాయ శాఖ ఏపీ వ్యవసాయ ఉద్యోగుల సంఘంతరపున ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ లోని రాష్ట్ర నాయకులు రావడం జరిగినది. ఆ సమావేశంలో వచ్చిన నాయకులు పలు అంశాలపై కూలంకషంగా చర్చించారు.అనంతరం రాష్ట్ర అడహక్ కమిటీని ఏర్పాటు చేయడమైనది.

**చైర్మన్ టి.వి.రామిరెడ్డి**
**కన్వీనర్ కాకర్ల వేంకటేశ్వర రావు**

కోశాధికారి దొగురు హరి పాల్గొన్నారు.జిల్లాల వారిగా అడహక్ కమిటీలు ఏర్పాటు చేయాలంటే జిల్లాల వారిగా సభ్యుల నుండి సభ్యత్వం చేసిన తర్వాత వీలైనంత తొందరగా జిల్లా కమిటీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటి నిర్ణయించడం జరిగినది. ఈ సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్కరు కూడా సంఘ నాయకులు చెప్పిన విషయాలపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి గు%శీ%టూరు నుండి టి.వి.రామిరెడ్డి , ఈస్ట్ గోదావరి జిల్లా నుండి కాకర్ల వేంకటేశ్వర రావు, కర్నూల్ జిల్లా నుండి రూపేష్ కుమార్ , నంద్యాల జిల్లా నుండి యం.శ్రీహరి, కడప జిల్లా పర్యవేక్షకులు దొగురు శ్రీహరి, వి.రఘురామ నాయుడు, యం. ఎ.ప్రసాద్ గౌడ్, వివిధ తాలూకాలు జిల్లాల నుండి వచ్చిన సభ్యులు పాల్గొ ని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ ఉద్యోగుల సంఘం సమావేశాన్ని విజయవంతం చేశారు.



## ప్రపంచ రెండవ డయాబెటిస్ రాజధాని భారతదేశం

**-డాక్టర్ హరినాధ రెడ్డి**




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 .పల్లె వెలుగు న్యూస్:**నవంబర్ 14 ప్రపంచ డయాబెటిస్ దినం పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల మరియు రావుస్ మహిళా డిగ్రీ కళాశాల నందు 150 మంది డిగ్రీ విద్యార్థులకు డయాబెటిస్ జబ్బు గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. డాక్టర్ సి మధుసూదనరావు ఐఎంఏ ఈ సభలో షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ హరినాథరెడ్డి,డాక్టర్ ఎస్ విజయబాబు షుగర్ వ్యాధి గురించి మాట్లాడారు. షుగర్ వ్యాధి రాకుండా ఉండాలి అంటే వ్యాయామం చేయడం, తక్కువ తినడం ,పనిచేయకుండా ఊరికనే బరువు పెరగటం ,చివరకు కలవరము, టెన్షన్ ,ఆత్రుత టెన్షన్ లేకుండా ఉండడం ఈ నాలుగు ఆయుధాలను షుగర్ వ్యాధిని అదుపులో ఉంచడానికి పనికి వస్తాయని చెప్పడం జరిగింది.కళాశాల చైర్మన్ అప్పారావు వైద్యుల నంద్యాల అసోసియేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు.

## బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 .పల్లె వెలుగు న్యూస్**):నంద్యాల భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ ధనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా ఐకాన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాము, గెలుపు పొందిన విద్యార్థులకు భాను సంస్థ అధ్యక్షులు ధనాల రవికాంత్ బాబు చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.భాను సంస్థ అధ్యక్షుడు లయన్ ధనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ ముందుగా బాలల దినోత్సవ శుభాకాంక్షలు, నేటి బాలలే రేపటి పౌరులు, బాలలకు ప్రేమను,సంరక్షణను,నాణ్యమైన విద్యను,ఇవ్వడమే, ఈ బాలల దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని ప్రసంగించడం జరిగింది.అలాగే రోజు ఎంతో మంది విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం చేయడం చాల సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబు బాష , మా నాన్న ధనాల గంగరాజు , హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధనాల శ్వేతకాంత్,విజయ్ పాల్, ఐకాన్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణారెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జగన్ ప్రభుత్వంలో మైనార్టీలు బయటికి రావాలంటే భయపడేవారు

**-రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్థాక్ అహమ్మద్**



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 .పల్లె వెలుగు న్యూస్**:రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయంలో మైనార్టీలు బయటకి రావాలంటే బయపడే రోజుల్లో,టిడిపి జండా ధైర్యంగా పట్టుకోవాలని మైనార్టీలకు అండగా నిలిచానని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్థాక్ అహమ్మద్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంలో నంద్యాల పట్టణానికి చెందిన ముస్తాక్ అహమ్మద్ కు రాష్ట్ర పదవి వరించడంతో మొదటి సారి నంద్యాలకు చేరుకున్నారు.నూనె పల్లె కు చేరుకోవడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయనకు పూలవర్షం కురిపించి,గజమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.పురవీధుల్లో రాష్ట్ర పదవి వచ్చేందుకు కృషిచేసిన నంద్యాల ప్రజల కు అభివాదం చేస్తూ ర్యాలీగా బయలుదేరారు.అనంతరం పద్మావతి నగర్ లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి జగన్ ప్రభుత్వంలో మైనార్టీలు బయటకు రావాలంటే బయపడేవారని అన్నారు.మైనార్టీలు ఎందరో టిడిపికి వీరాభిమానులు ఉన్నా వైసిపి ప్రభుత్వ వైఖరికి టిడిపి జండా పట్టుకోవాలంటే మైనార్టీలు బయపడే స్థితికి వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆరోపించారు.కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే మైనార్టీల సమస్యలు తీరుతాయని రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీలకు తెలియజేసి ధైర్యం నింపానని అన్నారు.వైసిపి ప్రభుత్వం మైనార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు బిజెపి పొట్టు ను అస్త్రంగా వాడు కుందని విమర్శించారు.బిజెపి అలియెన్స్ కు బయపడవద్దని మైనార్టీలకు రాష్ట్రమంతా తిరిగి చెప్పడంతో మైనర్టీలతో పాటు అన్ని వర్గాలు జై కొట్టడంతో భారీ స్థాయిలో విజయం సాధించారని అన్నారు.రాష్ట్రం బాగు పడాలన్నా ,అభివృద్ధి జరగాలన్న విజన్ లీడర్ చంద్రబాబు తోనే సాధ్యం అని ప్రజలందరూ నిరూపించారని అన్నారు.రాష్ట్ర భవిష్యత్తు,ప్రజలకోసం ప్రాణాలకు తెగించి పోరాటాలు చేశానని అన్నారు.రాష్ట్రంలో వైసిపి పాలనలో మైనారిటీలపై ఎక్కడ దాడులు జరిగినా వారికి మద్దతుగా నిలచానని అన్నారు.నంద్యాల పట్టణంలో అబ్దుల్ సలాం కుటుంభం ఆత్మహత్య చేసుకుంటే 20 రోజులు ఏకధాటిగా ధర్నాలు చేసిన విషయం గుర్తుచేశారు.మిస్బా ఆత్మహత్య చేసుకుంటే పలమనేరు డిఎస్పీ కార్యాలయం ఎదుట 500 మందితో ధర్నా చేశానని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని సంఘటనల్లో ధైర్యంగా వైసిపి ప్రభుత్వానికి భయపడకుండా పాల్గొనడం వల్ల నా పై అక్రమకేసులు బనాయించారని అన్నారు.నంద్యాలలో వైసిపి ప్రభుత్వంలో మదరసా ను కక్ష కట్టి మూఇంచారని అన్నారు.ఎన్నో పోరాటాల ఫలితం ,నన్ను గుర్తించి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువా కప్పి ,పుల మాలలు వేసి, బొకె లు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఖాజా ఫరీద్, టిడిపి సీనియర్ నాయకులు ఖాజా మౌలానా, ఇస్మాయిల్ , అబ్దుల్ రషీద్, ఎస్ఎండి రఫీ మౌలానా ముస్తఫా అహ్మద్ యువసేన, భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు ఎంఈఓ రామసుబ్బయ్య



**మహానంది నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్**గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని పాఠశాల విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఈఓ రామసుబ్బయ్య పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి జి.రవిరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,యువకులు గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానవంతులు కావాలన్నారు.ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా తొలి ప్రధానమంత్రి పండిట్ జనరల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గ్రంథాలయ అధికారి జి.రవిరాజు మాట్లాడుతూ నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు తిమ్మాపురం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు.గ్రంథాలయంలో వారోత్సవాలలో పాఠశాలల్లో వ్యాసరచన,చిత్రలేఖనం,జనరల్ నాలెడ్జ్,రంగవల్లులు,తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వారోత్సవాల ముగింపు వేడుకలో బహుమతులు,అందజేయడం జరుగుతుందన్నారు.అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దూదేకుల చంద్రమౌళి,శివ,నూలు రంగస్వామి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17 వ తేదీన 12 విభాగాలలో నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14 .పల్లె వెలుగు న్యూస్:**నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17 వ తేదీన సంజీవనగర్ రైతు బజార్ దగ్గర గల రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో

12 వేరు వేరు విభాగాలలో చదరంగం జట్ల ఎంపిక కోసం పోటీలు నిర్వహిస్తున్నారు. ఎంపికైన జట్లు డిసెంబర్ 12వ తారీకున నంద్యాలలో జరగబోవు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధిస్తారు.ఈనెల 16 వ తేదీ లోపు ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని సీఎంఎస్ జూనియర్ ఎస్ వి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ మునిశేఖర్, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి.రవి కృష్ణ , జి.రామ సుబ్బారెడ్డిలు తెలియజేశారు ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9010451585

## క్యాన్సర్ ను ముందుగా గుర్తిస్తే నిర్మూలన సులభం



**కొత్తపల్లి: నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్**గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ముందుగానే క్యాన్సర్ లక్షణాలను గుర్తిస్తే వ్యాధి నిర్మూలనకు సులభం అవుతుందని కొత్తపల్లి వైద్యాధికారి దీపా నాగ వేణి సూచించారు. గురువారం కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో ప్రారంభమైన క్యాన్సర్ నిర్ధారణ సర్వే ను పరిశీలించి తగు సూచనలు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయాలన్నారు. ముందుగానే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం వల్ల వ్యాధిని గుర్తిస్తే నిర్మూలనకు సులభతరం అవుతుంది అన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు.ప్రతి ఇంటిలో సర్వే చేస్తున్నప్పుడు ఆహారపు అలవాట్లు దినచర్య వ్యక్తులకు గతంలో వ్యాధుల గురించి ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాన్సర్ సర్వేను గ్రామాల్లో ఉన్న హెల్త్ అసిస్టెంట్ ఎంఎల్ హెచ్ పి ఆశా వర్కర్ కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు గ్రామాల్లో ఉన్న ఐదు గృహాలకు ఈ సర్వే చేయడం జరుగుతుందన్నారు. సర్వే చేస్తున్న అధికారులు సర్వే ప్రమాణాలను పాటించి సర్వేను పకడ్బందీగా చేయాలన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో సూపర్వైజర్ గుర్రప్ప దేవ కరుణమ్మ టీబి సూపర్వైజర్ చెరుకు రవికుమార్ హెల్త్ అసిస్టెంట్ సరిత ఎంఎల్ హెచ్పి శైలజ వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు ఉన్నారు.

## గ్రామీణ మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించాలి



**మహానంది నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్–** గ్రామీణ మహిళల్లో అక్షరాస్యతను పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని వయోజన విద్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రతాప్ పేర్కొన్నారు.మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో యుఎల్ఎల్ఎస్ ప్రోగ్రాంపై వివోఏలు,వయోజన విద్యా వాలంటీర్లకు అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ మహిళల్లో అక్షరాస్యత పెంచేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు.వయోజన విద్య ద్వారా మహిళల్లో చైతన్యం నింపాలన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు కిషోర్ రెడ్డి,లక్ష్మి,వెలుగు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం ప్రకృతి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు.





**బేతంచెర్ల నవంబర్14 పల్లె వెలుగు న్యూస్.** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధి శ్రీ మద్దిలేటి స్వామి దేవాలయ రోడ్ ప్రక్కన ఉన్న ,ప్రకృతి విద్యానికేతన్ నందు భారత దేశ ప్రధమ ప్రధాని,పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని, విద్యా నికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలలను పాఠశాల యాజమాన్యం నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల కరెస్పాండెంట్ రవికుమార్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ బాలల దినోత్సవం కార్యక్రమాలలో ఉపాధ్యాయులు మహేష్,శ్రీనాథ్, ప్రసాద్ రెడ్డి, భాగ్యవతి,మంజుల , పుష్పలత, శిరీష, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి నిధుల కేటాయింపులు పెంచాలి :యుటిఎఫ్

**ప్యాపిలి, నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో గత సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం 9.8 శాతం నిధులు మాత్రమే కేటాయించిందని అయితే ఇది గత బడ్జెట్ లతో పోల్చితే చాలా తక్కువగా ఉన్నాయని,ఈ నిధులు ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఏ మాత్రం ఉపయోగపడవని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు శాంతి ప్రియ,జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ లతీఫ్ విమర్శించారు.

యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ అధ్యక్షులు రమేష్ నాయుడు అధ్యక్షతన ఈరోజు ఆన్లైన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాల విద్యావ్యవస్థని అస్తవ్యస్తం చేసిందని దానిని తిరిగి పునర్నిర్మాణం చేసే పని ఈ ప్రభుత్వం చేస్తుందని ఉపాధ్యాయులు భావిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి చాలా తక్కువ నిధులు కేటాయించడం తీవ్ర నిరాశ పరచినదని తెలిపారు.ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి 30 శాతం నిధులు తమ బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలని చెప్పిన కొఠారి కమిషన్ సిఫార్సుల దరిదాపుల్లో కూడా ఈ బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిల గురించి కాని,12 వ పి ఆర్ సి కి సంబంధించిన అంశాలు కాని ఈ బడ్జెట్ లో ప్రస్తావించక పోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం కోసం బడ్జెట్ లో నిధులు పెంచాలని,ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు ఆసక్తిని పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆర్థిక బకాయిల చెల్లింపులు,12 వ పి ఆర్ సి అమలుకు తగు చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో మండల సహాధ్యక్షులు ఆంజనేయ ప్రసాద్,ఆర్థిక కార్యదర్శి మధు,జిల్లా కౌన్సిలర్లు బొజ్జన్న, అంజనప్ప, సర్వోత్తమ రెడ్డి,గోపాల్,సర్వజ్ఞ మూర్తి,శివ కేశవులు,సాలయ్య,కృష్ణా నాయక్,శేషయ్య,రాజన్న,రాజేంద్ర,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్క్రీనింగ్ తో క్యాన్సర్ పై విజయం సాధ్యం

### డాక్టర్. వాణిశ్రీ



**ప్యాపిలి నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్** మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామం లో గురువారం క్యాన్సర్ పై ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 14 వ తేదీ నుంచి ఎం ఎల్ ఎచ్ పి లు,ఏ ఎన్ ఎంలు ఆశాలు ఇంటికి ఇంటికి తిరిగి 18 సంవత్సరాలు దాటిన వారికి క్యాన్సర్ పరీక్షలు చేసి, లక్షణాలు ఉన్నవారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు రెఫెర్ చేసి చికిత్స అందేటట్లు చేస్తారని . మహిళలలో రొమ్ము క్యాన్సర్, గర్భశయ క్యాన్సర్ ఎక్కువ గా వస్తాయి, పురుషులలో అడిక్షన్ ద్వారా నోటి క్యాన్సర్ వస్తుంది . ఇవి హీరిడిటరీ ద్వారా, ఆహరపు అలవాట్ల ద్వారా వస్థాయని, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం, శరీరం పైన నొప్పి లేని గడ్డలు పెరుగుతూ ఉండడం వంటి లక్షణాలపైన సర్వే నిర్వహించడం జరుగుతుందని , ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,పరీక్షలు చేయించు కుని సర్వే కు సహకరించాలని తెలిపారు.వారానికి 5 రోజులు సర్వే నిర్వహిస్తారు.ప్రతి రోజు 5 ఇండ్ల ను తమ వైద్య సిబ్బంది దర్శిస్తారన్నారు .కార్యక్రమం లో గంగాదేవి, సుభాను,ధరణి,శ్రీనివాస రెడ్డి,చంద్ర,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### రాష్ట్ర ఉపాధి హామీ పథకం సంచాలకులు వై వి కె.షణ్ముఖ కుమార్







**మహానంది నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్**ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర ఉపాధి హామీ పథకం సంచాలకులు వై వి కె.షణ్ముఖ కుమార్ ఐఎఫ్ఎస్ పేర్కొన్నారు.మహానంది మండలంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. అల్లినగరం,గాజులపల్లె,బొల్లవరం గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాలలో క్రింద మంజూరైన సీసీ రోడ్ల పనులను పరిశీలించారు.ముందుగా మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బొల్లవరం గ్రామ పంచాయితీలో పాడి రైతులకు ఆసరాగా చేపట్టిన మిని గోకులం షెడ్ పనులను పరిశీలించారు.ఆర్ ఎస్.గాజులపల్లి మరియు గాజులపల్లి గ్రామ పంచాయితీలో వ్యవసాయ కళాశాల నందు పశు పరిశోధన కేంద్రంలో కమ్యూనిటీ ప్రాజెక్టు క్రింద బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి జరుగుతున్న పనిని పరిశీలించారు.అనంతరం పండ్ల తోటల పెంపకం క్రింద గాజులపల్లి రైతు పొలాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జనార్ధన్ రావు,జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీర్ శ్రీనివాస్,ఎపిడి బాలాజి నాయక్,ఎంపీడీవో మహమ్మద్ దౌలా,ఈవోఆర్డి నాగేంద్రుడు,ఏపీవో మనోహర్,ఏఈ రాజశేఖర్ రెడ్డి,ఈసీ రామేశ్వర్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శిలు సంజీవ రావు,భాస్కర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## 16న నంద్యాలలో యాదవ ఆత్మీయ సమ్మేళనం.



**వెలుగోడు నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన నంద్యాలలోని పద్మావతి నగర్ లో గల శ్రీకృష్ణ దేవాలయం నందు యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు ఎస్ రఘురాముడు యాదవ్ తెలిపారు. గురువారము విలేకరులతో మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిలభారత యాదవ మహాసభ యాదవభ్యుదయం పేరుతో సమావేశాలు నిర్వహించి క్లస్టర్ల ఏర్పాటు , శతాబ్ది ఉత్సవాల సన్నాహాలు గీతా అధ్యయనం, కార్యవర్గం గురించి చర్చ ఉంటుందని తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి నంద్యాల జిల్లాలోని యాదవులందరూ ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నాగేశ్వరావు యాదవ్ శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

## అరబిక్ మదరసాను సందర్శించిన ముస్తాక్ మౌలానా




**నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్–వెలుగోడు :** వెలుగోడు పట్టణంలోని సిరాజుల్ ఉలుమ్ అరబిక్ మదర్సాను రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా గురువారం సందర్శించారు. ఆయనకు మదరసా నిర్వాహకులు జావీద్ మౌలానా, అబ్దుర్ రహమాన్ మౌలానా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ మౌలానా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీలు అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలన్న ధ్యేయంతోనే రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాను అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు. తనకు ఈ పదవికి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మదరస నిర్వాహకులు ముస్తాక్ మౌలానా కు అల్లాహ్ మద్దతు ఎల్లపుడు ఉండాలని దువా చేశారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు ఎస్టీయు ఘన సన్మానం

**ప్యాపిలి నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్** వృత్తిలో చేరినప్పటి నుంచి వృత్తికి న్యాయం చేస్తూ ఎంతో మంది విద్యార్థుల జీవితాల్ని ఉన్నతంగా తీర్చిదిద్దడమే గాక సాహిత్య రంగంలో కూడా విశేషమైన కృషి చేస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేత రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ పురస్కారం -2024 పొందిన డాక్టర్ తొగట సురేశ్ బాబుకి పరిశోధన రంగంలో అలుపెరుగని కృషి చేసి భౌతిక శాస్త్రంలో ఇటీవలే డాక్టరేట్ అందుకున్న పి . రాంప్రసాద్ కు స్థానిక ప్యాపిలి పట్టణంలోని బీసీ కాలని పాఠశాలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో గతంలో సురేశ్ బాబు రాచర్ల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గా విధులు నిర్వహించారు. అలాగే డాక్టరేట్ పొందిన రాంప్రసాద్ గతంలో హుసేనపురం, బూరుగల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించారు. ఇటీవల వారివురు ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా, డాక్టరేట్ పొందిన సందర్భంగా వారి ప్రతిభను గుర్తించి ఎస్టీయు ప్యాపిలి మండల శాఖ వారు వారిద్దరికీ ఘనంగా పూలమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర నాయకులు వెంకట్ నాయక్,ఇక్బాల్, మౌలాలి, జిల్లా వాణి కన్వీనర్ చిన్నపరెడ్డి, ఎస్టీయు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజీ మస్తాన్ వలి, చంద్రమౌళి, ఏనుగు మర్రి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ఎస్టీయు కార్యవర్గ సభ్యులు సభ్యులు పవిత్రన్ రావ్, రమేష్ రెడ్డి,మద్దిలేటి, నాగ మల్లేష్, రామంజినేయులు, తిరుమలేశు, ,వెంకటేశ్వర్లు, అహమ్మద్, సుదర్శన్ రెడ్డి, వెంకటేశ్వరమ్మ, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.



# ఈ-కామర్స్ బిజినెస్ వైపు మహిళా సంఘాలను ప్రోత్సహించాలి..



## డీఆర్డీఏ, మెప్మా, డ్వామా అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి


## ఉపాధిహామీ పథకం లక్ష్యాలను అధిగమించాలి

**కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్** జిల్లాలోని మహిళా పొదుపు సంఘాలను ఈ-కామర్స్ బిజినెస్ వైపు అడుగులు వేయించి.. ప్రపంచ గుర్తింపుతో పాటు.. సంపూర్ణ సాధికారిత సాధించేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో డీఆర్డీఏ, మెప్మా, డ్వామా పరిధిలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న వివిధ రకాల పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలో జరుగుతున్న మహిళాభివృద్ధి, సంకేమ కార్యక్రమాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందని..జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు వికలాంగులు, వృద్ధాప్య, ఎఫ్.పి.ఓ., రాగ్ పికర్స్, చిరు వ్యాపారుల గ్రూపులను ఏర్పాటు చేసి.. వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిని మెరుగు పరచాలన్నారు. సమాజిక భద్రతలో భాగంగా.. వృద్ధాప్య మహిళా సంఘాలను ఏర్పాటు చేసి.. ఆయా సంఘాల పటిష్టతకు కృషి చేయాలన్నారు.

ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. అంతేకాకుండా వారికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణను అందించాలన్నారు. ఆ విధంగా జిల్లా నుండి అత్యంత నాణ్యతా ప్రమాణాలను.. కలిగిన వందలాది రకాల ఉత్పత్తులను రూపొందించాలన్నారు. మండల స్థాయిలో స్వయం సహాయక సంఘాలను కూడా ఈ కామర్స్ బిజినెస్ భాగస్వాములుగా అభివృద్ధి చేసి.. గ్రామీణ మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్ గా.. ప్రోత్సహించాలన్నారు. అపుడే గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత రెండూ ఫలిస్తాయన్నారు.

బ్యాంకు, బ్రాంచి వారీగా.. ఇప్పటివరకు అందించిన రుణాలు కాకుండా.. జిల్లాలో అర్హతలు కలిగిన అన్ని స్వయం సహాయక సంఘాలకు రానున్న నాలుగు నెలల్లో నిర్దేశిత లక్ష్యం మేరకు కొత్త రుణాలను రుణాలను మంజూరు చేయాలన్నారు. ఉమెన్ లెడ్ స్కీమ్ క్రింద జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం కంటే అదనంగా గ్రూపు సభ్యులకు ఇండివిజువల్ లోన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణాలు తీసుకున్న సభ్యుల యూనిట్లు నిర్వహణ, లోన్ రికవరీలు కూడా సజావుగా జరిగేలా సహాయం సహకారాలు అందించాలన్నారు.

మెప్మా పరిధిలో పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా.. డీఆర్డీఏ పరిధిలో మండలాల్లో కూడా చిరు వ్యాపారులకు (స్ట్రీట్ వెండర్లు) కూడా.. స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి.. ప్రభుత్వ పథకాల ద్వారా వ్యాపారాభివృద్ధి కోసం గ్రూపుల వారీగా రుణ సదుపాయంకల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా.. ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండస్ట్రియల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. రాగ్ పికర్స్ (పాత దుస్తులు, చిత్తు కాగితాలు ఏరుకునే వారు) కు కూడా ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి గ్రూపులను ఏర్పాటు చేసి.. బ్యాంకుల నుండి ఋణ సహాయం అందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలన్నారు.అంతేకాకుండా సభ్యులందరికీ పెన్షన్లు, ఆరోగ్యశ్రీ కార్డులు, నివాస గృహాలు



అందుతున్నాయా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, ఉన్నతి, వ్యవసాయ అనుబంధ, వ్యవసాయేతర ఉపాధి మార్గాల కల్పన, కోసం అందించే రుణ లక్ష్యాలపై, మహిళా మార్ట్ ల నిర్వహణ, చంద్రన్న బీమా, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాల అమలు సమీక్షించారు.

లిడ్వామా పరిధిలో.. ఎంజీఎన్ఆర్ఈజీఎస్, పిఎం కేఎస్ వై-2.0 (ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన), ఎన్టిఆర్ జలసిరి కార్యక్రమాలపై జిల్ కలెక్టర్ సమీక్షించారు. అలాగే.. ఉపాధి హామీ పనుల్లో భాగంగా.. ప్రత్యేక డ్రైవ్ ద్వారా జాబ్ కార్డుల స్వచ్చీకరణ చేపట్టాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి జాబ్ కార్డుల మంజూరు, మరణించిన, వలస వెళ్లిన వారి జాబ్ కార్డులు తొలగించడం.. వంటి చర్యలను ప్రత్యేక డ్రైవ్ లో నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఉపాధిహామీ పథకం లక్ష్యాలనుఅధిగమించాలన్నారు.డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది ప్రతి ఒక్కరూ గ్రూప్ ఫార్మేషన్, ఫైనాన్సింగ్, గ్రౌండింగ్, బుక్ కీపింగ్ మొదలైన ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. అంతేకాకుండా.. మండలాల్లో సచివాలయాల వారీగా ఎన్ని స్వయం సహాయక సంఘాలు వున్నాయనే వివరాలను అందజేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేస్తూ.. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా సంపూర్తి చేయాలన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో డీఆర్డీఏ, మెప్మా, డ్వామా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, జోయల్ విజయ్ కుమార్ లతో పాటు డిపిఎంలు, ఏ.పి.డి.లు, మెప్మా సి.ఎం.ఎం.లు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ ట్రూ ఆఫ్ చార్జీలను తగ్గించాలి-సిపిఎం

**పాములపాడు నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్-** పాములపాడులోని, మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర జెమిని ఎలక్షన్లను రద్దు చేయాలని, కరెంట్ ట్రూ ఆఫ్ చార్జీలను తగ్గించాలని, నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని, ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించాలని, మహిళలు-చిన్నపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను వెంటనే ఆపాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ సుభద్రమ్మకు సిపిఎం పార్టీ నాయకులు టీ. వెంకటేశ్వరరావు,రాజు వెంకట రమణ, రంగస్వామి, ఏసేపు, ఆంజనేయులు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, తదితర నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలను వంద రోజులలోపే అమలు చేస్తామని ప్రజలకు వాగ్దానం చేసి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. వంద రోజులు దాటినా కూడా ఉచిత ఇసుక ఇవ్వకపోవడంతో గత ఐదు నెలలుగా భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీలు, వాహనదారులు, సిమెంట్ వ్యాపారస్తులు, స్టీల్ వ్యాపారస్తులు, హమాలీలు దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది పని లేక, వ్యాపారం జరగక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా కూడా పేద,మధ్యతరగతి ప్రజలపై అధిక భారం మోపుతున్నారు అన్నారు. నిత్యవసర ధరలు కూడా ఆకాశాన్ని ఉంటాయని, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై కరెంటు బిల్లుల భారం మోపుతున్నారన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ,ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారని వారికి వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు పెట్టుబడి కింద 20 వేల ఆర్థిక సహకారం ఇస్తామని చెప్పారు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జమిని ఎలక్షన్లు పెట్టి ప్రాంతీయ పార్టీల ఓటు బ్యాంకు ను దోచుకొని, అధికారంలోకి వచ్చి, ప్రభుత్వ రంగ శాఖలను తన చెప్పు చేతుల్లో పెట్టుకొని నియంత పాలన చేయాలని



చూస్తుందన్నారు. కనుక ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జెమినీ ఎలక్షన్లు రద్దు చేయాలని, కరెంటు బిల్లుల, నిత్యవసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలని, ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.

## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు.

### ఎంఈఓ సుభాన్.




**నందికొట్కూర్ నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్**నేటి బాల బాలికల రేపటి భావి భారత పౌరులని విద్యార్థి దశలో విద్యను ఇష్టంతో అభ్యసించినప్పుడు ప్రతి ఒక్కరికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఇది ప్రతి విద్యార్థి దృష్టిలో ఉంచుకోవాలని ఎంఈఓ సుభాన్ తెలియజేశారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని హాజీ నగర్ ఎంపీ యుపిఎస్ స్కూల్ ను చిల్డ్రన్స్ డే సందర్భంగా మండల విద్యాధికారి సుభాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థులతో సమావేశమై చిల్డ్రన్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించుకోవాలి

### డిఎల్పిఓ రాంబాబు

**మహానంది నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్**గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని డిఎల్పిఓ రాంబాబు సూచించారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ లో జరుగుతున్న ప్రజా ప్రతినిధులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.గ్రామాల్లో వనరుల సద్వినియోగం,మౌలిక వసతుల కల్పన,పారిశుద్ధ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల,ఈవోఆర్డి నాగేంద్రుడు,జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

# ఆలయాల వద్ద జాగ్రత్తలు పాటించండి





**కొత్తపల్లి: నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్**నేడు కార్తీక పౌర్ణమీ సందర్భంగా ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ఆలయాల వద్ద సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ ఎం. కేశవ సూచించారు. గురువారం మండలంలోని సంగమేశ్వరం వద్ద ఉమామహేశ్వరాలయం, ఎగువ పుష్కరఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందితో భద్రత నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా సంగమేశ్వరం పుష్కర ఘాట్వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఆయలాల సిబ్బంది భక్తులకు ఎప్పటికప్పు జాగ్రత్తలను తెలియజేస్తూ ఉండాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు. కృష్ణానదిలో స్నానాలు ఆచరించే టప్పుడు భక్తులు ఎంతో జాగ్రత్త వహించాలని చెప్పారు. ఆయన వెంట ఆలయ పురోహితుడు రఘురామ శర్మ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మద్ధిలేటీ స్వామి దేవాలయ భూమి హద్దులపై ఫారెస్ట్ అధికారులతో పరిశీలన.

## శ్రీ మద్ది లేటీ స్వామి ప్రసాదం ఉచితంగా పంపిణీ కార్యక్రమం



**బేతంచెర్ల నవంబర్ 14(పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలోవెలసి ఉన్నలక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం ప్రముఖ వైష్ణవ క్షేత్రం అగు,శ్రీ మద్ధిలేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం పరిధిలో ఆలయ భూముల హద్దులను గురువారం నాడు సంభందిత ఫారెస్ట్ అధికారులు మరియు ఉపకమిషనర్ %ఊ% శ్రీ మద్దిలేటీ స్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు పరిశీలన చేయడం జరిగింది సదరు భూములను శ్రీ స్వామి అమ్మవార్ల అభివృద్ధి పనులు చేపట్టుటకై భూ పరిశీలన చేశారు.అలాగే 15 వతేది శు క్రవారం దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల ప్రకారం దేవాలయం చుట్టు ఉన్న గ్రామాలైన అంబాపురం, ఆర్ఎస్. రంగాపురం గ్రామాలలోని ఎస్సి, ఎస్టీ కాలనీలలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి వారి ప్రసాదంను ఉచితంగా పంపిణీ చేయుదురని ఈఓ.ఎం. రామాంజనేయులు తెలియజేశారు.

# నేటిబాలలే రేపటి పౌరులు



**కొత్తపల్లి: నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్** నేటిబాలలే రేపటి పౌరులు అని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలో జవహర్లాల్ నెహ్రూ జీయంతిని పురష్కరించుకొని జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి నెహ్రూ చిత్రపటాలకి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక నృత్యాల, డ్యాన్సులు, నాటకాలు, అంగరంగ వైభంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి తరానికి భవిష్యత్తు మార్గదర్శకులు అన్నారు. ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.

# నాటు సారా రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్.

## 20 లీటర్ల నాటుసారా స్వాధీనం.. మోటార్ సైకిల్ సీజ్.

### ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు.



**నందికొట్కూర్ నవంబర్ 14( పల్లె వెలుగు న్యూస్**నాటు సారా తయారుచేసిన విక్రయించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు హెచ్చరించారు. గురువారం రాబడిన సమాచారం మేరకు నందికొట్కూరు పట్టణంలో అల్లూరు రోడ్డు మార్గంలో అక్రమంగా నాటసార ను మోటార్ వెహికల్ పై రవాణా చేస్తూన్న పట్టణానికి చెందిన షికారి అశోక్ ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 20 లీటర్ల నాటు సారా, రవాణాకు వినియోగించిన మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్కారి ఎస్సై జఫ్ఫుల్లా, హెడ్ కానిస్టేబుల్ పద్మనాభం, కానిస్టేబుల్ సుధీర్, శివన్న, మధు ప్రసాద్, సంధ్యారాణి పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా ఎస్ఎస్టి విజిలెన్స్ కమిటీ మెంబర్ గా వెంకటరమణ



**విజయవాడ చీఫ్ బ్యూరో నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్** రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఆర్డర్ కాపీ తీసుకున్న అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జి వెంకటరమణ.

గురువారం విజయవాడలోని మంత్రిగారి క్యాంప్ ఆఫీసులో రామాపురం మండల నాయకులు గాలివీటీ సురేంద్రరెడ్డి, నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి, మార్పూరు చెన్న కృష్ణారెడ్డి ల ద్వారా అన్నమయ్య జిల్లాకు ఇటీవల కొత్తగా నియమితులైన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఆర్డర్ కాపీ వెంకటరమణకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు పూర్తిగా వెనుకబడిన ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి సముచిత న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఎక్కడ సమస్యలు లేకుండా చూడాలని ఆయన వెంకటరమణకు సూచించారు.

# గ్రామాల్లో సుస్థిరత సాధించే దిశగా అడుగులు వేయాలి

**మహానంది నవంబర్ 14పల్లె వెలుగు న్యూస్** గ్రామాల్లో ప్రజల కనీస అవసరాలు తీరుస్తూ భవిష్యత్ తరాల కొరకు వనరులను మిగులుస్తూ సుస్థిరత సాధించే దిశగా అడుగులు వేయాలని రీసెర్చ్ పర్సన్ స్వర్ణ కుమార్ పేర్కొన్నారు.మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియన్ 2024 -25 పై ఎంపీడీవో మహబూబ్ దౌల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు.పేదరిక నిర్మూలన,నాణ్యమైన విద్య,గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,ఈఓఆర్డి నాగేంద్రుడు,ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ



# జ్ఞాన శక్తితోనే సమాజ తలరాతను మార్చేది విద్యార్థులే

**పాములపాడు నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్**నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో చిల్డ్రన్స్ డే సందర్భంగా ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ ఆటల పోటీల్లో గెలుపొందినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ హౌస్ , మరియు డొక్కా సీతమ్మ హౌస్ మొదటి స్థానము దక్కించుకున్నారు. మొదటి స్థానం సాధించిన హౌసెస్ కి స్కూల్ కమిటీ చైర్మన్ వేణు గోపాల్ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ వేణుగోపాల్ మాట్లాడుతూ , బాల్యాన్ని తలచుకుంటే మనకి ఎన్నెన్నో మధురమైన జ్ఞాపకాలు. అమ్మ పక్కలో పడుకుని కబుర్లు. నాన్న భుజాన ఎక్కి షికార్లు! పక్కింటి అక్కలతో తిరునాళ్లు! ఎదురింటి బుర్ర మీసం మావయ్య చూడడానికి గంభీరంగా ఉన్నా మనసు వెన్న. ఎన్ని కథలు చెప్పేవాడనీ! అసలు వీధిలో పిల్లలంతా కలిస్తే... ఇల్లే గుర్తొచ్చేది కాదు. భయం అన్న మాటకి అర్థమే తెలియని రోజులు. పాతికేళ్ల క్రితం వరకు బాల్యం అందరికీ దాదాపుగా ఇలాగే ఉండేది. అప్పటి పిల్లలుగా, ఇప్పటి పిల్లల తల్లితండ్రులుగా ఆలోచి7 ¬ మాత్రం ఇంతలో ఎంత మార్పో- అనిపిస్తోంది. అప్పట్లో మనకున్న స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు గానీ, సమాజంలో భద్రత గానీ మన పిల్లలకున్నాయా? ఏడాదికోసారి పొరుగూళ్లో అమ్మమ్మ వాళ్లింటికి వెళ్లడం అప్పట్లో మనకు దొరికిన విలాసం. ఇప్పుడో... వారానికోసారైనా పిల్లల్ని తీసుకుని బయటికెళ్లకపోతే మనకే తోచదు. అలాగని ఎక్కడికెళ్లినా చెయ్యి మాత్రం వదలం. ఒంటరిగా పక్కింటికి పంపడానికి కూడా వణికిపోతున్నాం. అయిన వాళ్లనే నమ్మలేని పరిస్థితిలో ఉన్నాం.

సూపర్ హీరోలు మీరే!

పిల్లాడు ఏదైనా తప్పు చేస్తే కోప్పడతాడు తండ్రి. 'మొన్న నువ్వు కూడా అలాగే చేశావు కదా నాన్నా' అని ప్రశ్నిస్తాడు కొడుకు. అంతే... తండ్రికి కోపం వచ్చేస్తుంది. నాన్నకే ఎదురు తిరుగుతావా అంటూ తల్లి వచ్చి ఒక్కటేస్తుంది. ఇక్కడ తప్పు ఒప్పులతో సంబంధం లేదు. పిల్లలన్నాక పెద్దల్ని గౌరవించి తీరాలన్నది రూలు. మనల్ని వేలెత్తి చూపటం అంటే అగౌరవపరుస్తున్నట్లే భావిస్తాం. పిల్లాడికి భయభక్తులు లేకుండా పోవడానికి కారణం నువ్వ నువ్వంటూ తల్లిదండ్రులు ఘర్షణపడటమే! తన తప్పేంటో తెలియని అయోమయం పిల్లాణ్ని మరొకసారి నోరెత్తనీయకుండా చేస్తుంది. ఇలాంటి సంఘటనలు మన ఇళ్లలో సాధారణం. పిల్లలకు ఏమీ తక్కువ కాకుండా చూసుకోవాలన్న ఆత్రుతతో ఇంటాబయటా కష్టపడి పనిచేస్తూ తీవ్ర ఒత్తిడికి లోనవుతుంటారు తల్లిదండ్రులు. తమ కష్టానికి ప్రతిఫలంగా పిల్లలు చెప్పిన మాట వింటూ బాగా చదువుకుని తమ కలల్ని నెరవేర్చాలని ఆశిస్తారు. వారి రూపురేఖల్లో తమ పోలికలు చూసుకుని నడవడికలో లోపాలున్నాయని మనకి తెలుసు. అయినా మనని మనం సరిదిద్దుకోం. పిల్లలు మాత్రం పర్ఫెక్ట్ గా ఉండాలనుకుంటాం. వాళ్ల నుంచి మంచి ప్రవర్తననే ఆశిస్తాం. మన ఆశల్లో, ఆశయాల్లో తప్పు లేదు, ఆచరణలోనే ఉంది. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేయదన్న సామెత మనకే వర్తిస్తుంది. పిల్లలకు తొలి గురువులు అమ్మానాన్నలే. తమ తల్లితండ్రులకన్నీ తెలుసు, వాళ్లు తప్పు చేయరన్న నమ్మకం పిల్లలది. అందుకే అనుకరిస్తారు. ఆ అనుసరణ మంచిలో ఉంటే మెచ్చుకుంటున్నాం. చెడులో ఉంటే తట్టుకోలేక వెంటనే పిల్లల్ని సరిదిద్దడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ లోపం ఉన్నచోట కదా సరిదిద్దాల్సింది! పిల్లల మనస్తత్వ నిపుణులు రోజులో ఒక్కపూటైనా ఇంటిల్లిపాదీ కలిసి భోజనం చేయమని చెబుతుంటారు. ఆ సమయంలో అందరూ కాసేపు మనసువిప్పి మాట్లాడుకోవాలి. ఆరోజు తాము నేర్చుకున్న కొత్త విషయం, చేసిన మంచి పని లాంటివి చెప్పమని ఒకరినొకరు ప్రోత్సహించుకోవాల ఆ క్రమంలో పెద్దవాళ్లు తాము చేసిన పొరపాట్లనూ చెబుతూ తప్పు చేశాననీ ఇంకెప్పుడూ ఇలా చేయననీ చెప్పాలి. చూసి నేర్చుకునే పిల్లలకు అంతకన్నా వేరే పాఠాలేమీ అక్కర్లేదు. 'ప్రపంచంలో ఏ మార్పు అయితే కోరుకుంటున్నావో ఆ మార్పు ముందుగా నీలో చూపించు' అని గాంధీజీ అనలేదూ! తల్లిదండ్రులకూ అదే శిరోధార్యం! చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలకు అలాగే తల్లిదండ్రులకు చక్కటి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.



# యాగంటి క్షేత్రంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని దంపతుల పూజలు..







**కార్తీక పౌర్ణమి ఆకాశ మహాదీపోత్సవం ఏర్పాట్ల పరిశీలన...**

**యాగంటిలో( 15న) నేడు అఖండ' కార్తీక పౌర్ణమి శోభ..**

**మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకాశ మహాదీపోత్సవం...**

**కార్తీకమాసోత్సవం పురస్కరించుకుని 15న కార్తీక పౌర్ణమి రోజున**

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం ఎర్రమల కొండల్లో వెలసిన సుప్రసిద్ధ శైవ క్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యం వెలిగే ఆకాశదీపం, భక్తులు వెలిగించే లక్ష దీపోత్సవం వెలుగులతో పాటు ఎర్రమల కొండల్లోని ఎగువన ఉన్న పచ్చిమ పర్వతసానువుల్లో ఆకాశ మహా దీపోత్సవంవెలుగుతో అలరారనుంది.

వివరాల్లోకి వెళితే..

దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ క్షేత్రంలో శివుడు లింగాకారంలో కాకుండా పార్వతిసమేతంగా విగ్రహరూపాన స్వయంభువుగా వెలసి భక్తులకు దర్శనమిస్తున్నారు.

సాధారణ రోజుల్లోనే కాకుండా, ప్రతియేటా మాఘమాసంలో,కార్తీక మాసంలో, శివరాత్రి పండుగ పర్వదినాల్లో పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వచ్చి ఉమామహేశ్వరులను దర్శించుకుంటారు.

కాలజ్ఞాన తత్వవేత్త శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి తన కాలజ్ఞానంలో కలియుగాంతన యాగంటి బసవయ్య అంతకంతకు పెరిగి రంకె వేస్తాడని ప్రవచించిన నంది విగ్రహం ఇక్కడ ప్రత్యేకత. అలాగే నిత్యం జాలువారే నీటిబుగ్గ ప్రవాహంతో ఏర్పడిన చిన్నకొనేరు,పెద్ద కోనేరు భక్తులకు కనువిందు చేస్తుంటాయి. దీనితో రెండు తెలుగు రాష్ట్రాలనుంచే కాక కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలనుంచి శివానుగ్రహంతో పాటు సహజ సిద్ధమైన ప్రకృతి రమణీయత వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు వస్తూండటంతో ఈ క్షేత్రం నిత్యం సందడి నెలకొంది. అయితే ఇంతటి ప్రాశస్త్యం ఉన్న యాగంటి క్షేత్రం మరింత ప్రసిద్ధి చెందేలా శ్రీ ఉమామహేశ్వర స్వామి ప్రియభక్తుడు, క్షేత్రం అభివృద్ధికి అహర్నిశలు తపించే పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ క్షేత్రంలో ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి రోజున అఖండ జ్యోతి వెలిగేలా ఏర్పాట్లు చేశారు. యాగంటి పర్వతసానువుల్లో...ఒక గిరిపై అరుణాచలంలో పౌర్ణమి రోజున ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారో అలాంటిఏర్పాట్లు 2022 లో చేశారు. ప్రధానంగా అఖండ జ్యోతిని వెలిగించేందుకు 1000 కేజీల ఆవు నెయ్యితో, 150 నుంచి 180 మీటర్ల దీపపువత్తి వెలిగేలా శాశ్వత స్తూపం ఏర్పాటు చేసారు. 2022లో మొట్టమొదటి సారి అఖండ జ్యోతి వెలుగులు క్షేత్రం నలుదిశలా ప్రసరించాయి. ఈ ఏడాది కూడా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల రెడ్డి , శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ, దాతల సహకారంతో శుక్రవారం కార్తీక పౌర్ణమి రోజున సాయంత్రం 5.30 ని.లకు మహాదీపోత్సవ జ్యోతి వెలిగించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ఘనంగా ప్రారంభమైన గ్రంధాలయ వారోత్సవాలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 14, పల్లె వెలుగు న్యూస్**ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో గురువారం గ్రంధాలయ వారోత్సవాలు ఆళ్లగడ్డ గ్రంధాలయం అధికారిణి అరుణ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమాయ్యాయి. ఈ కార్యక్రమానికి రవి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జి వెంకటసుబ్బయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు ఆందోని రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై దేశ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయం లో వివిధ పోటీల పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. యువతి యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం గ్రంథాలయ అధికారిణి అరుణ కుమారి మాట్లాడుతూ నేటి నుండి 20 వ తేదీ వరకు గ్రంధాలయ వారోత్స వాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. పాఠకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు వారోత్సవాల్లో పాలుపంచుకొవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో వై పి పి ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, వైపిపిఎం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అబ్దుల్ రహీం, పాఠకులు లక్ష్మిరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ పరీక్షలు చేయించుకోండి


## డాక్టర్ శివ శంకరుడు

బనగానపల్లె మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బనగానపల్లె పట్టణము 5వ సచివాలయం నందు క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించడం జరిగిందనీ డాక్టర్ సి హెచ్ యస్ శివశంక రుడు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సి హెచ్ ఎస్ శివ శంకరుడు ,ఎంపీహెచ్ ఈఓ నల్లగట్ల వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరూ కూడా మగ ఆడ అనే లింగ భేదం లేకుండా ప్రతి ఒక్కరు కూడా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని వారు కోరారు.ముఖ్యంగా జీవనశైలి దిన చర్య మార్పుల వల్ల ముఖ్యముగా బీపి, షుగర్, ఒబిసిటి ,మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారందరూ స్క్రీనింగ్ చేయించుకోవాలని కోరారు. గురువారం ఇంటింటికి తిరిగి సర్వే కార్యక్రమం చేయడం జరిగింద నీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ %జనూ% శివ శంకరుడు గారు ఎంపీహెచ్ఈఓ ఎన్ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ అయ్యమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, %మీనూ% రమేష్, ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# వీడని వర్షం.. ఆగిన మగ్గం

**చీరాల,** : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, మంగు వాతావరణంతో నేతన్నల మగ్గాలు ఆగాయి. పని కుంటుపడింది. చేనేత ఉపవృత్తుల పనులు ఆగాయి. దీంతో రోజువారీ మజూరీతో జీవనం సాగించే సగటు చేనేత కార్మికులు భృతికి ఇబ్బంది పడుతున్నారు. వర్షం కురిసినా, మంగు వాతావరణం ఉన్నా మగ్గం పనికి ఆటంకమే. పోగు అతకదు. పని సాగదు. ఇక ఉప వృత్తులలో పడుగులు, పాగళ్లుకు సంబంధించిన పనులు పూర్తిగా ఆగిపోతాయి. పెద్ద రకాలు నేసే నేతన్నలకు ఆర్థిక పరిపుష్టి ఉంటుంది. కొన్ని రోజులు పని ఆగినా వారు తట్టుకోగలరు. అయితే సాధారణ కార్మికులు ఏ రోజు పనిచేస్తే ఆ రోజు అన్నట్లు వారి భృతి ఉంటుంది. ఈ క్రమంలో పని ఆగితే వారు అప్పులు చేసే పరిస్థితే. ఇదిలావుంటే కొద్దిరోజులుగా వాతావరణ మార్పులతో జలుపు, జ్వరాలు ఎక్కువగా ఉన్నాయి. అలా వ్యాధిన పడినవారి వైద్య ఖర్చులు, పని ఆగిపోవడంతో రెండు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పరంగా తగిన సాయం అందించాలని నిరుపేద నేతన్నలు కోరుతున్నారు.



# శ్రీ వివేకానంద విద్యా విహార ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.


### జ్ఞాన శక్తితోనే సమాజ తలరాతను మార్చేది విద్యార్థులే..

### కరస్పాండెంట్ ఆర్ఎస్సార్ గోపాల్-:



**పాములపాడు పల్లె వెలుగు న్యూస్:** తెల్ల కాగితంపై కలం అక్షరాలను కూర్చితే.. జ్ఞాన శక్తితో సమాజ తలరాతను మార్చగలిగేది నేటి విద్యార్థులేనని వివేకానంద ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఆర్ ఎస్ ఆర్ గోపాల్ అన్నారు.. మండల కేంద్రమైన పాములపాడు లోని శ్రీ వివేకానంద విద్యా విహార్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.. ఈ సందర్భంగా భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. స్వాతంత్రానంతరం భారతదేశానికి ప్రధానిగా ఎన్నికై భారతీయ ఔన్నత్యాన్ని చాటి చెప్పారన్నారు. 16 సంవత్సరాలు భారత ప్రధానిగా పని చేశారన్నారు... బాలల పట్ల ఆయనకున్న ఆప్యాయతలు చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు.. విద్య, దేశం పట్ల సమగ్ర అవగాహన, వ్యక్తిత్వ వికాసం, బాలల దినోత్సవ విశిష్టతను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వివరించారు.. అనంతరం క్రీడల్లో, వ్యాసరచన పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు డైరెక్టర్ దేవిక బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల డైరెక్టర్ రాయపాటి దేవిక, ఉపాధ్యాయులు షాజహాన్,సురేంద్ర, బాలకృష్ణమ్మ, నారాయణ ఆచారి, హబీబుల్లా, రామస్వామి జయలక్ష్మి, హసీనా, స్రవంతి, చంద్రకళా రాణి,కళావతి, శిరీష తదితరులు పాల్గొన్నారు

# రాష్ట ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత



**నవంబర్ 14 పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న జిల్లా పరిషత్ పాఠశాల వెలుగోడు ప్రధానోపాధ్యాయులు శ్రీ హెగ్డే సత్యనారాయణ గారికి హృదయపూర్వక శుభకాంక్షలు. తెలియజేస్తూ ఫోటో ప్రజెంటేషన్ అందజేసిన వెలుగోడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ ఖాదర్ భాషా గారు .

# నేడు యాగంటిలో కార్తీక లక్ష దీపోత్సవం..

### పాల్గొననున్న ఆర్ అండ్ బి మినిస్టర్ బీసీజేఆర్ దంపతులు..

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర కార్తీకమాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం దేవస్థానం ప్రాంగణంలో దేవస్తానం ఆధ్వర్యంలో కార్తీక లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బి చంద్రుడు గురువారం తెలిపారు. సాయంత్రం 6.30 గంటలు నిర్వహించే ఈ దీపోత్సవంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు బిసి జనార్ధన రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి బీసీ ఇందిరమ్మలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవస్థానంలో ఉదయం స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు, సహస్రనామవాలి పూజలు ఉంటాయన్నారు. లక్ష దీపోత్సవం అనంతరం భక్తాదులకు ఉచిత ప్రసాదవితరణ ఉంటుందన్నారు. ఈ దీపోత్సవం కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.



# 24 న బలిజ సంఘీయుల కార్తీక వనబోజనం...

### ఆర్ అండ్ బి మంత్రిని ఆహ్వానించిన సంఘం నాయకులు..

పవిత్ర కార్తీక మాసోత్సవంలో భాగంగా ఈనెల 24న మండల స్థాయిలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నామని బనగానపల్లె మండల స్థాయి బలిజ సంఘీయులు తెలిపారు. ఈ మేరకు బనగానపల్లె ఎమ్మెల్యే ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డిని ఆహ్వానిస్తూ గురువారం సాయంత్రం స్థానిక మంత్రి నివాసంలో మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరమ్మని కలిసి తమ ఆహ్వానాన్ని మన్నించి కార్తీక వనభోజనం రావాల్సిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ కార్తీక వనబోజనం కార్యక్రమంలో తాము తప్పకుండా పాల్గొంటామని అన్నారు. అయితే వనబోజనం విందులో ప్లాస్టిక్ గ్లాసులు,కవర్లు ఉపయోగించకుండా పేపర్ గ్లాసులు ఉపయోగించాలన్నారు ఉండాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగం వలన ఎదురయ్యే దుష్ఫలితాలను వివరిస్తూ, భవిష్యత్తులో ప్రతిఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కంకణం కట్టుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో వివిధ గ్రామాలనుంచి వచ్చిన బలిజ సంఘీయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

